RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 19 అక్టోబర్ 2025 ఆదివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:118

### గ్రూప్-2 పరీక్షల్లో విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన

# సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 18 ప్రజాబలం ప్రతినిధి:** గ్రూప్-2 పరీక్షల్లో విజేతలకు ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. విద్యార్థి, నిరుద్యోగ యువత ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్న సీఎం.. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో పదేళ్ల అధికారం చెలాయించిన వాళ్లు ఒక్కక్షణం కూడా నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ పలు అంశాలపై మాట్లాడారు.'అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నాం.' అని సీఎం రేవంత్ అన్నారు.'మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలి. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పలుకుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలి.' అని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

# బిసి జేఏసి రాష్ట్ర బంద్ విజయవంతం

### అన్ని వర్గాలకు అభినందనలు తెలిపిన బిసి జేఏసి చైర్మన్, ఎంపి ఆర్ కృష్ణయ్య



**హైదరాబాద్ అక్టోబర్ 18 ప్రజాబలం ప్రతినిధి:** సీ జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ ప్రశాతంగా ముగిసింది. ఈ మేరకు బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య బైక్ పై, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ గంగిరెడ్డులతో వినూత్న నిరసన తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఈ రోజు బంధు సంపూర్ణ విజయవంతంగా ముగిసిందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామ, జిల్లాలలో బంద్ ప్రశాంతంగా ముగిసిందన్నారు.బిసి బంద్ కు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్స్, కాలేజ్ లు, ఆర్టీసీ ఉద్యోగులు,135 కుల సంఘాలు, ప్రతి ఒక్కరూ బిసి బంద్ లో పాల్గొన్నారు. బీసీలకు వాటా దక్కాలని, న్యాయం చేయాలని బలమైన సంకేతాలు ఇచ్చారు.బిసిల ఆకాంక్షల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరావాలి.ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బందులు కలిగినవి వారికి కృతజ్ఞతలు పేర్కొన్నారు.76 సంవత్సరాల నుండి తమ వాటాలో మోసం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొట్లాడితే స్థానికంగా మా కోట మేము సాదించుకుంటాము.భవిష్యత్ లో ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్న బిసి జాక్ నిర్ణయం తీసుకొని ప్రకటిస్తాము.తెలంగాణ ఉద్యమం లాగా, సాగర హారమ్, మిలియన్ మార్చ్ లాంటి కార్యకమాలు తీసుకొని తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. చట్ట సభలలో తమ రిజర్వేషన్లు సాధించేవరకు, తెగించి పోరాడుతా మని తేల్చి చెప్పారు.ఈ రోజు జరిగిన బిసిల బంధు చరిత్రలో నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని, కో చైర్మన్ దాసు సురేష్, బీసీ జేఏసీ మీడియా కన్వినర్ గుజ్జ కృష్ణ, బీసీ సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రామకోటి,లతో పాటు వివిధ సంఘాల బీసీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై సిఎం అసంతృప్తి

### సిఎస్, సిఎంవొ కార్యదర్శులతో సిఎం రేవంత్ రెడ్డి సమావేశం



**హైదరాబాద్ అక్టోబర్ 18 ప్రజాబలం ప్రతినిధి** సిఎస్, సిఎంవొ కార్యదర్శులతో సిఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై సిఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారుల పని తీరులో ఇంకా మార్పు రాలేదని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారు పని తీరులో ఇంకా మార్పు రావట్లేదని పేర్కొన్నారు. అధికారులు అలసత్వం వీడి పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని తెలిపారు. %కూశ్రీంశీ =ఝుఽ% - బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపిలు మోడీపై ఒత్తిడి తేవాలి: హరీశ్ రావు %కూఽజవతీఅంవవఎవత్% అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తేనే పనులు వేగవంతం అవుతాయని సిఎం స్పష్టం చేశారు. ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని అన్నారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలని.. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదని పేర్కొన్నారు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యచరణను వెంటనే చేపట్టాలని.. ఇకపై సిఎస్, సిఎంవొ అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని ఆదేశించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా బిసి బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు..

వార్తా 2 లో












**జూబ్లీ హిల్స్ ప్రజాబలం ప్రతినిధి** ,జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక బీ ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత శనివారం మూడో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డీ ,ఎమ్మెల్యేలు డి .సుధీర్ రెడ్డి ,కె .పి .వివేకానంద,మాజీ కార్పొరేటర్ షఫీ పాల్గొన్నారు .



# ప్రజాబలం

## 19 అక్టోబర్ 2025 ఆదివారం

## మెరుగయిన మహిళా భద్రత

మహిళల భద్రతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో అగ్రస్థానానికి దూసుకుపోతుండటం గర్వకారణం. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అవగాహన కార్యక్రమాలు, పోలీసుల సత్వర స్పందన... ఇలా అన్నీ కలసి మహిళలకు భరోసా, నమ్మకం కల్పిస్తున్నాయి. ప్రతి మహిళ ధైర్యంగా న్యాయం కోసం పోరాడే సామర్థ్యాన్ని పొందేలా ప్రత్యేక పథకాలు పాలకులు అమలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాకముందు రాష్ట్రంలో హింస, అత్యాచారాల సంఖ్య పెరిగిపోయింది. మహిళలు భయంతో బతికే పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్సీఆర్బీ%-%2023 నివేదిక ప్రకారం, గత ప్రభుత్వ పాలనలో మహిళలు, బాలికలపై నేరాలు, అఘాయిత్యాలు గణనీయంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా 8,416 కేసులు నమోదైతే, అందులో 2,826 (33.57శాతం) ఏపీలోనే ఉన్నాయి. బాధితుల సంఖ్యలో కూడా దేశంలో 8,661 మంది ఉంటే, ఏపీలో 3,020 మంది బాధితులు ఉన్నారు. జాతీయ క్రైం రేటు 1.3గా ఉండగా, ఏపీలో ఇది 10.6గా ఉందంటే గత ప్రభుత్వ హయాంలో మహిళలపై దాడులు ఎంత ఘోరంగా జరిగాయో అర్థమవుతున్నది. షెల్టర్‌హోమ్‌లలో బాలికలపై లైంగిక వేధింపుల విషయంలోనూ ఉత్తరప్రదేశ్ తరువాత ఏపీ మూడవ స్థానంలో ఉంది.

దళితులపై దాడుల విషయంలో కూడా దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. వారానికి ముగ్గురు దళిత మహిళలు అత్యాచారానికి గురైన కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా 57,789 ఎస్సీ/ఎస్టీ కేసులలో 2,027 ఏపీలోనే నమోదయ్యాయి. ప్రతి నెలా మూడు హత్యలు, నలుగురిపై హత్యాయత్నాలు, వారానికి 11 దాడులు, రోజుకు సగటున 5%-%6 అకృత్యాలు జరిగాయంటే పరిస్థితి ఎంత హీనంగా ఉండేదో అర్థమవుతోంది. మహిళలు, బాలికల భద్రతపై ఎన్సీఆర్బీ గణాంకాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అత్యాచారాల్లో 98 శాతం కేసుల్లో నిందితులు బాధితురాళ్లకు పరిచయమైనవారే అని ఎన్సీఆర్బీ రిపోర్ట్ స్పష్టం చేసింది. 2023లో పోక్సో కింద నమోదైన 858 కేసుల్లో 99.4 శాతం బాధితులకు తెలిసినవారే నిందితులుగా తేలారు. వీటిలో 425 కేసులు సోషల్ మీడియా పరిచయాల వల్ల, 335 కేసులు కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగువారి వల్ల, 93 కేసులు బాధితుల సొంత కుటుంబసభ్యుల వల్ల చోటుచేసుకున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల్లో భద్రతపై నమ్మకం పెరిగింది. హత్యలు, నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడం వల్ల రాష్ట్రంలో భద్రతా వాతావరణం మెరుగుపడింది. ఇందుకు గణాంకాలే సాక్ష్యాలు. గత ఏడాదితో పోలిస్తే మహిళలపై దాడులు 4.84శాతం తగ్గినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో తెలిపారు. వరకట్న మరణాలు 86 నుంచి 49కి, మహిళా హత్యలు 33 నుంచి 28కి తగ్గాయి. 343 మంది నిందితులపై పోక్సో చట్టాన్ని అమలు చేశారు. 13,672 పాఠశాలలు, కళాశాలల్లో స్వీయరక్షణ శిక్షణ, 17,576 మంది బాలికలను శక్తి వారియర్స్‌గా తీర్చిదిద్దారు. కేవలం 15 నెలల్లోనే కూటమి ప్రభుత్వం మహిళల భద్రతా ప్రమాణాలను పెంచింది. అత్యాచారాలు, దాడులపై సాంకేతికత, పోలీసు చర్యలు, సామాజిక అవగాహనలను సమన్వయం చేసి, భద్రతా వాతావరణాన్ని పెంపొందించింది. 'నేషనల్ యాన్యువల్ రిపోర్ట్ ఇండెక్స్ ఆన్ ఉమెన్స్ సేఫ్టీ%-%2025' ప్రకారం, విశాఖపట్టణం దేశంలోనే అత్యంత సురక్షిత నగరాల్లో రెండో స్థానంలో నిలిచింది.

రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నేరాల నుంచి రక్షణకు అవగాహన కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాం. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలో పర్యటించి, మహిళలకు చట్టాలు, హక్కులపై అవగాహన కల్పిస్తున్నాం. వన్ స్టాప్ సెంటర్ల ద్వారా వందలాది మహిళలు రక్షణ పొందుతున్నారు. గృహహింస, ఆస్తి వివాదాలు, ఉద్యోగం చేసే ప్రదేశాల్లో వేధింపుల విషయంలో న్యాయం పొందుతున్నారు. అదేవిధంగా ఫేక్ శక్తి సదన్‌లపై ఉక్కుపాదం కూడా మోపాం. మహిళా సంక్షేమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళలను ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తున్నది. దీపం పథకం, తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సహాయం, ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. మహిళల స్వయం సమృద్ధి కోసం హస్తకళలు, చిన్న వ్యాపారాలు, డిజిటల్ మార్కెటింగ్, నైపుణ్య శిక్షణలను అందిస్తున్నారు. అయితే, కొన్ని సంఘటనలు ఇంకా కలవరపెడుతున్నాయి. పాలకొల్లు, ఉయ్యూరు, విజయవాడ సమీప గ్రామాలు, విశాఖలో చోటుచేసుకున్న ఘటనలు సమాజం ఎంత జాగ్రత్తగా ఉండాలో సూచిస్తున్నాయి. శారీరకంగా, మానసికంగా బలహీనమైన బాలికలు దాడులకు గురై తమ వేదనను బయటపెట్టలేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై న్యాయ ప్రక్రియ కూడా వేగవంతం కావాలి, ప్రత్యేక కోర్టులు మరింత బలంగా పనిచేయాలి. కేవలం చట్టాలే సరిపోవు, సామాజిక దృక్పథం కూడా మారాలి. కుటుంబం, పాఠశాలలు, సమాజం కలిసి కృషి చేస్తేనే మహిళలు ధైర్యంగా జీవించే ఆస్కారం కలుగుతుంది.

## రాష్ట్ర వ్యాప్తంగా బిసి బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు..













**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** స్థానిక సంస్థలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ తో బిసి సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన బంద్ లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించడంతో పాటు డీసీసీ అధ్యక్షులకు జిల్లాల్లో బంద్ ను విజయవంతం చేసేందుకు అవసరమైన సూచనలు చేశారు.

హైదరాబాద్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉదయం నుంచి బంద్ ను పర్యవేక్షించారు. అలాగే అంబర్ పెట్, ఇమ్లీబన్, అంబెద్కర్ విగ్రహాల వద్ద స్వయంగా బంద్ లో పాల్గొన్నారు. అలాగే మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, సీతక్క, కొండ సురేఖ, ఎంపీ అనిల్ యాదవ్, తదితరులు హైదరాబాద్ బంద్ లో పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి లో పాల్గొన్నారు. సంగారెడ్డి.లో జగ్గారెడ్డి సూచన మేరకు బంద్ పెద్ద ఎత్తున జరిగింది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో మంత్రులు, డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు పాల్గొని విజయవంతం చేశారు.

లిబర్టీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి

జై బీసీ,బీసీల ఐక్యత వర్ధిల్లాలి...బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధిద్దాం అంటూ నినాదాలు చేసిన పీసీసీ ,మంత్రులు

**మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ**

- బీసీ జేఏసీ పిలుపు మేరకు ప్రజలు శాంతియుతంగా స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు
- ఒక్కబస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదు
- ఈ బంద్ న్యాయమైనది
- ఏళ్ల తరబడి చూస్తున్న ఆకాంక్ష నెరవేర్చుకునే సమయం ఆసన్నమైంది
- మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసింది
- బిల్లులను గవర్నర్ దగ్గరికి పంపితే కేంద్రం అడ్డుకుంటుంది
- GO ఇచ్చి ఎన్నికలకు వెళ్తే న్యాయపరంగా చిక్కులు వస్తున్నాయి
- న్యాయమైన కోరిక ఉత్పన్నమైనప్పుడు అధికారంలో ఉన్నా మద్దతు పలకాలి. అందుకే మద్దతిస్తున్నాం
- ఇది రాహుల్ గాంధీ భుజాన వేసుకున్న అంశం
- సంపూర్ణ మద్దతిస్తూ బంద్ లో పాల్గొంటున్నాం
- కేంద్రం వద్ద ఇది పెండింగ్ లో ఉందని ప్రజలకు తెలుసు
- ఈ బంద్ వల్ల ప్రధానికి కనువిప్పు కలుగుతుంది
- బీజేపీ, brs నాయకులను కోరుతున్నా.... రాజకీయాలు ఎన్నికల వరకే
- పార్టీలకు అతీతంగా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్దాం అని కోరుతున్నా
- ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉంది. ఇందులో ఎలాంటి అపోహలు లేవు
- రిజర్వేషన్ సాధించే వరకు మేము పోరాడుతాం

మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా కుల సర్వే నిర్వహించి శాసన సభ లో చట్టం చేసి గవర్నర్ దగ్గర ఆమోదం నుండి రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉంది

మార్చి 30 నుండి గవర్నర్ దగ్గరకు వెళ్ళిన బిల్లులు ఇంత వరకు ఆమోదం పొందలేదు

గ్రామ పంచాయతీ ఎన్నికలు లేక రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం నిధులు రాక ఇబ్బందులు ఉంది..

అన్ని రాజకీయ పార్టీల. మద్దతు బిల్లులు పాస్ చేసుకోవడం జరిగింది..

నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం,తదుపరి చర్యలు తీసుకపోవడం వల్ల అమలు జాప్యం జరుగుతుంది

న్యాయ స్థానాల్లో పోరాటాలు చేస్తాం.. హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తాం..

అన్ని రకాల పోరాటాలు జరిగే సందర్భంలో. తెలంగాణ బలహీన వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి మాదిగ దండోరా ,మాల మహానాడు ,బీసీ సంఘాలు ఐక్య సమితిగా బంద్ కి పిలునిచ్చారు..వారికి అభినందనలు

బంద్ ప్రశాంతంగా జరుగుతుంది..

రవాణా శాఖ మంత్రి గా అన్ని రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు బస్సులు కూడా బంద్ చేసుకోవడం జరిగింది

ప్రజలకు అసౌకర్యం అయినప్పటికీ బంద్ ప్రభుత్వాల పై ప్రభావం పడడానికి ఉంటుంది

ముఖ్యంగా బండి సంజయ్,కిషన్ రెడ్డి లు ,బీజేపీ ఎంపిలంత తెలంగాణ బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు కేంద్రానికి చెప్పే ప్రయత్నాలు చేయండి

రిజర్వేషన్లు అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా బలహీన వర్గాలకు న్యాయం చేసిన రాష్ట్రంగా మీ నాయకత్వంలో ఇచ్చే ప్రయత్నం చేయండి

తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబడే పరిస్థితి వస్తుంది..

కేంద్రంలో బాధ్యత మీది..రాష్ట్రంలో మా బాధ్యత నిర్వహించాం..

నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలి

ఏ న్యాయస్థానంలో అయినా మేము వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉన్నాం..

బంద్ లో పాల్గొన్న ప్రజలకు అభినందనలు..

42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో మన పోరాటం కొనసాగాలి..

42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి %ఝుఎ% పోరాటాలు కొనసాగించారు..

## సింగరేణి సంస్థలో దీపావళి బోనస్ గా ఒకొక్క కార్మికుడికి లక్ష మూడు వేల చెల్లింపు: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ దీపావళి బోనస్ కోసం 400 కోట్లు వెచ్చించనున్న సింగరేణి.అక్టోబర్ 18వ తేదీన కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల.దీపావళికి ముందు సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరొక తీపి కబురు.దీపావళి బోనస్ గా పిలుచుకునే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ పి.ఎల్.ఆర్, స్కీం బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 1.03 లక్షల రూపాయల బోనస్ ను చెల్లింపునకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోందని పేర్కొన్నారు. దీపావళి బోనస్గా 400 కోట్ల రూపాయలను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1.03 లక్షలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. మొత్తమ్మీద 39,500 మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి ఆదేశాల మేరకు శనివారంకార్మికులకు దీపావళి బోనస్ చెల్లించనున్నట్లు సంస్థ సిఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.సింగరేణి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు మరింత అంకితభవంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ బోనస్ సొమ్మును కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేయాలని లేదా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో పొదుపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి బోనస్ కేవలం కార్మికులకు మాత్రమే వర్తిస్తుంది. అధికారులకు వర్తించదు భూగర్భంలో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు మరియు సర్ఫేస్ లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి రూ 1.03 లక్షల పూర్తి బోనస్ అందుతుంది. అంతకంటే తక్కువ దినాలు పని చేసిన వారికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను చెల్లిస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ బోనస్ను పొందడానికి అర్హులని తెలిపారు.

# మోపిదేవి దారెటు

గుంటూరు, అక్టోబరు 18, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రాజకీయంగా తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నట్లయింది. గత కొన్ని నెలల నుంచి మోపిదేవి మాట కూడా వినిపించడం లేదు. రాజ్యసభ సభ్యుడిగా ఉండాల్సిన మోపిదేవి వెంకటరమణ రాజీనామా ఇప్పుడు ఖాళీగా గోళ్లు గిల్లుకుంటూనే ఉన్నారు. మహా అయితే.. రానున్న కాలంలో ఎమ్మెల్సీ పదవి దక్కుతుందేమో కానీ.. టీడీపీ ప్రభుత్వంలో మోపిదేవి వెంకటరమణకు మంత్రి పదవి దక్కడం మాత్రం జరిగే పని కాదు. అందులోనూ రేపల్లెలో తన చిరకాల ప్రత్యర్థి అనగాని సత్యప్రసాద్ ఉన్నప్పుడు మోపిదేవిని బొట్టు పెట్టి పిలిచి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఎంతమాత్రం లేదు. ఇంతోటి దానికి ఎందుకు రాజీనామా చేసి పార్టీ మారారంటూ అనుచరులే ప్రశ్నిస్తున్నారు.. ఇక రేపల్లె నియోజకవర్గంలోనూ వేలు పెట్టే అవకాశం కూడా మోపిదేవి వెంకటరమణకు గాని, ఆయన అనుచరులకు గాని లేదు. అది అనగాని అడ్డా కావడంతో మోపిదేవి నామమాత్రపు నేతగానే మిగిలిపోయారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న మోపిదేవి వెంకటరమణ తన పదవికి రాజీనామా చేశారు. రాజ్యసభకు రాజీనామా చేసి ఆయన ఎమ్మెల్సీగా ఎన్నిక కావాలని భావించారు. కొన్ని నెలల నుంచి మోపిదేవి వెంకటరమణ పదవి కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకూ ఐదు ఎమ్మెల్సీ పోస్టులు భర్తీ అయినా అందులో మోపిదేవి పేరు కనిపించలేదు. మూడు టీడీపీ, జనసేన, బీజేపీ చెరొక స్థానం తీసుకున్నా మోపిదేవి వెంకటరమణకు మాత్రం ఛాన్స్ రాలేదు. .. రానున్న ఖాళీల తర్వాత ఏదైనా మోపిదేవి వెంకటరమణకు ఛాన్స్ ఉంటే ఉండవచ్చు. కానీ ఎమ్మెల్సీకి మించి మోపిదేవి వెంకటరమణ ఎదగలేరన్నది వాస్తవం. ఎందుకంటే వైసీపీ నుంచి వచ్చిన నేత కావడంతో పాటు జగన్ కు జిగిరీ దోస్త్ కావడంతో చంద్రబాబు నాయుడు అంత తేలికగా మోపిదేవిని నమ్మే అవకాశం లేదు. రాజ్యసభ పదవి త్యాగం చేసినందుకు ఎమ్మెల్సీ పదవి దక్కే అవకాశముంది. అదీ ఒక్క ఛాన్స్ వరకూ మాత్రమే అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. వైసీపీలో ఉన్న సమయంలో ఓడిపోయినా మంత్రిని చేసి, తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజ్యసభ పదవికి ఎంపిక చేసిన పార్టీని కాదని మోపిదేవి వెంకటరమణ సైకలెక్కి ఇప్పుడు బాధపడితే ప్రయోజనం ఏముంటుంది?

# విజయసాయిరెడ్డి యాక్టివ్ పాలిటిక్స్...

నెల్లూరు, అక్టోబరు 18, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. రాజకీయాలకు సన్యాసం చెప్పి తాను వ్యవసాయం చూసుకుంటానని చెప్పిన విజయసాయిరెడ్డికి తిరిగి పాలిటిక్స్ పై మోజు పెరిగిందంటున్నారు. ఆయన తన అత్యంత సన్నిహితుడితో కలసి మాట్లాడినప్పుడు ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిసింది. అయితే వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరిగింది. కానీ సాయిరెడ్డి ఇప్పటి వరకూ ఆ పార్టీలో చేరలేదు. బీజేపీ అయినా ఆయనను కాదనుకుని ఉండాలి. లేకుంటే అది ప్రచారానికే పరిమితమయి ఉండాలి. కానీ విజయసాయిరెడ్డి ఇప్పుడు ఏ పార్టీలో చేరతారన్నది ఆసక్తికరంగా మారింది. వైసీపీలో చేరే అవకాశాలు ఎంత మాత్రం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ మద్యం కేసులో విజయసాయిరెడ్డి ఇచ్చిన లీకులు కావచ్చు. తర్వాత వైఎస్ షర్మిలతో భేటీ అవ్వడంతో జగన్ పార్టీలోకి రీఎంట్రీ అనేది జరగని పని అని అందరూ అభిప్రాయపడుతున్నారు. అందులో వైఎస్ జగన్ విషయంలో సాయిరెడ్డిని తిరిగి చేర్చుకునేది ఉండకపోవచ్చు. విజయసాయిరెడ్డి చెప్పిన తర్వాత ఏపీ మద్యం కేసులో రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు రావడంతో పాటు పలు రకాల ఆరోపణలు చేయడం, జగన్ పై కోటరీ అంటూ విమర్శలు చేయడంతో విజయసాయిరెడ్డిని జగన్ పార్టీలోకి తిరిగి చేర్చుకునే అవకాశాలుండకపోవచ్చు. ఇక విజయసాయిరెడ్డి టీడీపీలో చేరాలనుకున్నప్పటికీ బహుశా చంద్రబాబు నాయుడు అంగీకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ తో పాటు పార్టీపైన చేసిన విమర్శలను క్యాడర్ ఎవరూ మర్చిపోలేదు. సాయిరెడ్డిని పార్టీలో చేర్చుకుంటే క్యాడర్ నుంచే అసహనం వ్యక్తమయ్యే అవకాశముంది. ఇక ఆయనకు ఏపీలో మిగిలిన పార్టీలు ఒక రెండే రెండు. ఒకటి జనసేన రెండు కాంగ్రెస్. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కూడా సాయిరెడ్డికి సాధ్యం కాకపోవచ్చు. చేరినా నామమాత్రపు నేతగానే మిగిలిపోవచ్చు. ఇకపోతే మిగిలింది కాంగ్రెస్ ఒక్కటే. ఏపీలో ఏమీ లేని కాంగ్రెస్ కు వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ గా ఉండటంతో కీలకంగా మారే అవకాశముంటుంది. షర్మిలకు రాజకీయంగా వెన్నుదన్నుగా ఉంటారన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# సేనతో సేనాని..

విజయవాడ, అక్టోబరు 18, రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేసేందుకు, సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేందుకు "సేనతో సేనాని – మన నేల కోసం కలిసి నడుద్దాం" అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన పార్టీ ప్రకటించింది. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుంది. మార్పు కోరుకుంటే రాదు – మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుంది. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు రిజిస్టర్ చేసుకునే అవకాశాల్ని కల్పించారు. సేనతో సేనాని కార్యక్రమం ఆగస్టు 28 నుంచి 30 వరకు విశాఖపట్నంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో విస్తృత స్థాయిలో జరిగింది. జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలు, యువత వేలాదిగా పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ప్రసంగంలో పార్టీ భవిష్యత్ ప్రణాళికలు, ఉత్తరాంధ్ర అభివృద్ధి, సమాజ సేవలు చర్చించారు. పోరాటం చేసేవాడే వీరుడు కాదు, అండగా నిలబడిన ప్రతి ఒక్కరూ వీరులే అని ఆయన అన్నారు. ఆ సమావేశం స్ఫూర్తిని కొనసాగించేందుకు ఈ ఏర్పాటుచేశారు. పాల్గొనాలనుకునే యువత ఖీఖీ కోడ్ స్కాన్ చేసి లేదా లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. పార్టీ అధికారిక సోషల్ మీడియా పోస్టలలో ఖీఖీ కోడ్ అందుబాటులో ఉంది. లైవ్ స్ట్రీమింగ్ కోసం యూట్యూబ్ లింక్: ష్ట్రఋఋజూఋ://లిలిలి.ఎనీబీబీఏఎ.ఇనీఎ/శ్రీతిలవ/చీలీతీ7జబఉశ్రీశ్రీతీఖీ. ఈ కార్యక్రమం జనసేన పార్టీకి రెట్టింపు బలాన్ని ఇస్తుందని, యువతను సమాజ సేవలోకి తీసుకువచ్చి భవిష్యత్ నాయకులను తయారు చేస్తుందని భావిస్తున్నారు.

# డ్రోన్ హబ్ గా కర్నూలు

కర్నూలు, అక్టోబరు 18, కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో 300 ఎకరాల్లో ఈ డ్రోన్ హబ్ ఏర్పాటు కానుంది. ఇక్కడ విమానశ్రయం, ఫ్లై జోన్ ఉండటం కారణంగానే ప్రభుత్వం ఓర్వకల్లులో ఈ హబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అయితే, అందరూ అనుకున్నట్లు ఇది కేవలం డ్రోన్ తయారీ కేంద్రం కాదు. ఇది డ్రోన్‌కు సంబంధించి అన్ని విషయాలకు సమగ్ర కేంద్రంగా నిలవనుంది. ఈ హబ్‌లోనే తయారు చేస్తారు. తయారు చేసిన డ్రోన్లను అన్ని విధాలా పరీక్షించే సదుపాయాలు కల్పిస్తారు. అంతే కాకుండా, వివిధ రకాల సాంకేతికతలను కలబోసి కొత్త తరం డ్రోన్ల తయారీ కోసం పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలను ఈ డ్రోన్ హబ్‌లో ఏర్పాటు చేస్తారు. దీంతో పాటు డ్రోన్ల మరమ్మతులు స్టేషన్స్ ఉంటాయి. ఇక డ్రోన్లకు అవసరమైన సర్టిఫికేషన్ (ధృవీకరణ) వంటి సదుపాయాలన్నీ ఇక్కడ లభిస్తాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే, ఎండ్ టు ఎండ్ సొల్యూషన్స్ అందించడమే ఈ డ్రోన్ హబ్ ముఖ్య లక్ష్యం. కర్నూలులోని ఓర్వకల్లులో ఏర్పాటు చేసే డ్రోన్ హబ్‌కు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలోనే అతిపెద్ద కామన్ డ్రోన్ టెస్టింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇది తయారయిన డ్రోన్ల నాణ్యతకు హామీకి, సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుంది. ఇక్కడ డ్రోన్లను తయారు చేయడమే కాదు. వీటిని ఆపరేట్ చేసే డ్రోన్ పైలట్‌లు, టెక్నీషియన్లు, ఇంజనీర్లను తయారు చేయడానికి శిక్షణా అకాడమీలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు నెలకొల్పుతారు. దీని ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఓర్వకల్లు ప్రాంతం కర్నూలు విమానాశ్రయం, జాతీయ రహదారులకు అనుకూలంగా ఉండటమే కాకుండా, హైదరాబాద్–బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు దగ్గరగా ఉండటం వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా అనుకూలంగా ఉంటుంది. డ్రోన్ హబ్ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోనున్నాయి.

కర్నూలులో ఈ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఈ రంగంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలవుతుంది. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన డ్రోన్ పాలసీ ద్వారా సుమారు వేయి కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రానున్న ఐదేళ్లలో దాదాపు 3 వేల కోట్ల రాబడి వస్తుందని అంచనా. అయితే, ఈ డ్రోన్ సిటీలో ఇప్పటికే డ్రోన్ రంగంలో మంచి పేరున్న సంస్థ గరుడ ఏరోస్పేస్ వంద కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. డ్రోన్ల తయారీ, మరమ్మతులకు సంబంధించిన డ్రోన్–యాజ్–ఎ–సర్వీస్ అందించే అనేక దేశీయ, విదేశీ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. దీంతో అనేక దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ పెట్టుబడులను ఈ డ్రోన్ సిటీలో పెట్టేందుకు చర్చలు ప్రారంభించాయి.

పెరగనున్న ఉపాధి అవకాశాలు

డ్రోన్ హబ్ ద్వారా భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది.

దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగానూ 40 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించవచ్చని అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా, ఇక్కడ ఏర్పాటు చేసే నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా 25 వేల మందికి డ్రోన్ పైలట్‌లుగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున యువతకు ఉపాధి లభిస్తుందని ఈ రంగంలోని నిపుణులు చెబుతున్నారు.

# హోటళ్లపై కమ్యూనిస్టుల ప్రతాపం

కరీంనగర్ లో ఓపెన్ చేసిన హోటళ్ళ పై కమ్యునిస్టులు తమ ప్రతాపం చూపారు. బస్ స్టాండ్ సమీపంలోని కల్పన హోటల్, శ్వేతా హోటల్లో సిపిఐ కార్యకర్తలు ప్లేట్లు పగలగొట్టి సామాగ్రిని కింద పడేసారు. బలవంతంగా బంద్ చేయించారు.

# ఫ్యూచర్ లీడర్ లోకేష్ నా...



విజయవాడ, అక్టోబరు 18, చంద్రబాబు తర్వాత ఎవరు.. ఈ ప్రశ్నకు టీడీపీలో అయితే ఆన్సర్ వెంటనే వస్తుంది నారా లోకేష్ అని..! మరి కూటమి ప్రభుత్వంలో ఎవరు..? అది చెప్పడం కొంచం కష్టం.. అయితే ఆ కష్టాన్ని ప్రధాని మోదీ ఈజీ చేస్తున్నారా.. ? నారా లోకేష్‌ను ఫ్యూచర్ లీడర్‌గా రెడీ చేస్తున్నారా..?ఏపీలో ఎన్నికలు కొత్త 'సన్‌రైజ్'ను తీసుకురావచ్చు, కానీ 'సన్ సెట్' కూడా జరుగుతుంది" అని మోదీ చంద్రబాబు, లోకేష్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఇక్కడ సన్‌సెట్ అంటే నారా లోకేష్ రాజకీయ భవితవ్యం ఆ ఎన్నికలతో ముగిసిపోతుందన్నది మోదీ మాటల అంతరార్థం అదే నరేంద్రమోదీ .. అదే కర్నూలులో ఇప్పుడు ప్రధానిగా అధికారిక హోదాలో నారా లోకేష్ కు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. అవసరానికి మించి ఎలివేషన్ ఇస్తున్నారు. చిన్నబాబుతో ప్రత్యేక సమావేశాలు.. ఆయన్ను ప్రత్యేకంగా పొగడటాలు.. ట్వీట్‌లలో ప్రత్యేక ప్రస్తావనలు..వీటన్నింటి ద్వారా ప్రధాని మోదీ నారా లోకేష్ ఫ్యూచర్ లీడర్ అన్న సంకేతాలు ఇస్తున్నారా..?ప్రస్తుతానికి ఇది అప్రస్తుతమే కానీ? ఓ చర్చ అయితే పార్టీలో నడుస్తుంటుంది కదా.. టీడీపీలో అయితే దీనిపై పెద్దగా ఆలోచించడానికేం ఉండదు.. చంద్రబాబు తర్వాత లోకేషే.. ! అయితే పార్టీలో పొజిషన్ కాకుండా.. ప్రభుత్వంలో పొజిషన్ గురించి మాట్లాడుకున్నప్పుడు దీనికి ఆన్సర్ చెప్పడం అంత సులభం కాదు. పైగా చంద్రబాబు యాక్టివ్‌గా ఉన్నంత కాలం ఆయన నాయకత్వమే ఉండే అవకాశం ఉంటుంది. ఏపీలో బీజేపీ మైనర్ పార్టీ కాబట్టి.. ఈ కూటమిలో కీలకంగా ఉన్న జనసేన, బాగా పాపులారిటీ ఉన్న జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా లోకేష్ కు పోటీదారు అవుతారు. అయితే ఈ డిస్కషన్ రాకుండా చేసేందుకు రెండు పార్టీల నేతలు ఈ చర్చను రానివ్వరు. పైగా పవన్ కల్యాణ్ చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వంలో ఇంకో 15 ఏళ్లు ఉండాలని పలు సందర్భాల్లో చెప్పారు. లోకేష్ కూడా తన రాజకీయ భవితవ్యంపై చర్చ రాకుండా జాగ్రత్త పడతారు.. కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకారం జరిగిన విషయాన్ని గుర్తుచేసుకుంటే.. అప్పట్లో పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ ఇచ్చిన ప్రాధాన్యత తెలుస్తుంది. ప్రమాణ స్వీకార వేదికపై పవన్‌ను ప్రత్యేకంగా పక్కకు పిలవడం? ఆ తర్వాత అమరావతి 2.0 కార్యక్రమంలోనూ పవన్ కు ప్రాధాన్యత ఇవ్వడం? మరో సందర్భంలో ఆయన్ను పెనుగాలిగా అభివర్ణించారు. ఇప్పటికీ పవన్ కల్యాణ్ పట్ల ఆ ప్రత్యేకమైన అభిప్రాయం ఉంది. అయితే ఈ మధ్య కాలంలో లోకేష్ ఢిల్లీ స్థాయిలో రైజ్ అయ్యారు.

కూటమిలో కీలకంగా ఉన్నప్పటికీ జాతీయ స్థాయిలో మాత్రం లోకేష్ లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేసేవారు. అయితే విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం తర్వాత లోకేష్ రేంజ్ పెరిగింది. గిన్నీస్ రికార్డ్ స్థాయిలో దాని నిర్వహణ విషయంలో లోకేష్ చూపిన చొరవను ప్రధాని గుర్తించారు. వేదిక మీదనే ప్రత్యేక స్థానాన్నిచ్చారు. ఆ తర్వాత వచ్చి తనను కలవాలంటూ పిలిచారు. ప్రధాని ఆహ్వానం మేరకు లోకేష్ కుటుంబంతో సహా వెళ్లి మోదీని కలిశారు. ఆయనతో కలిసి దాదాపు గంటన్నర సేపు డిన్నర్ మీటింగ్ చేశారు. అప్పటి నుంచే మోదీతో లోకేష్ అటాచ్‌మెంట్ పెరిగింది. ఆ తర్వాత లోకేష్ ఢిల్లీ వెళ్లడం కూడా పెరిగింది. చాలామంది కేంద్రమంత్రులను తరుచూ కలుస్తున్నారు. గుగూల్ ను విశాఖకు రప్పించడంతో ఆయన ఖ్యాతి అమాంతం పెరిగిపోయింది. ప్రధాని సహకారం లేకుండా ఇది జరిగే అవకాశం లేదు. యోగాంధ్ర సక్సెస్ గురించి ఆయన కేంద్ర కేబినెట్‌లో మాట్లాడారు. నిన్న కర్నూల్ పర్యటన తర్వాత.. ట్వీట్ చేసిన ప్రధానమంత్రి? ప్రత్యేకంగా లోకేష్‌ను మెన్షన్ చేశారు. దీనిని బట్టే ఆ ట్వీట్‌కు ఉన్న ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ప్రత్యేకంగా చెప్పడానికి లోకేష్ ఏమీ ముఖ్యమంత్రి కాదు కదా? లోకేష్‌కు ఆ స్థాయి ఎలివేషన్ ఇవ్వడానికి ప్రధానికున్న ప్రధానమైన కారణం ఏంటి.ఈ ఎన్నికల్లో అప్రతిహత విజయంతో కూటమి ఏపీలో తిరుగులేని స్థానంలో ఉంది కానీ.. 2019కి ముందు పరిస్థితి వేరు. ప్రధాని హోదాలో నరేంద్ర మోదీతో సహా.. బీజేపీ మొత్తం లోకేష్‌ను కూడా టార్గెట్ చేసింది. అంటే 2019కి ముందు నారా లోకేష్ పై ప్రధాని మోదీకి తీవ్రమైన వ్యతిరేకత భావం ఉంది. వారసత్వంగా వచ్చి ప్రజలపై పెత్తనం చేయాలనుకుంటున్నారని భావనకు వచ్చారు. సమర్థత ఉన్న వారసులను ప్రోత్సహించడానికి మోదీ వెనుకాడరు. కానీ ప్రజలపై బలవంతంగా రుద్దితేనే వ్యతిరేకిస్తున్నారు. లోకేష్ విషయంలో అప్పట్లో ఆయన అదే ఫీల్ అయ్యారని ప్రచారసభల్లోని మాటలను బట్టి అర్థమైపోతుంద ఆ తర్వాత ఐదేళ్లకు పరిస్థితులు మారాయి. 2024లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే ఈ కూటమి కట్టడంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారని.. బీజేపీని టీడీపీని కలపడానికి తన వంతు కృషి చేశారని జనసేన నేతలు .. పవన్ కల్యాణ్ కూడా చెబుతుంటారు. దానికి తగ్గట్లుగా ప్రధాని ఆయనకు ప్రాధాన్యం కూడా ఇచ్చారు. "రాష్ట్రవ్యాప్తంగా 'సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్' ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. సృజనాత్మక పోటీల ద్వారా, యువతలో జీఎస్టీ పట్ల అవగాహన పెంచగలిగారు.." అని అభినందించారు. ప్రత్యేకంగా ట్వీట్ కూడా చేశారు. ఇటీవలి కాలంలో ప్రధాని మోదీ .. నారా లోకేష్ పై ప్రత్యేకమైన అభిమానం చూపిస్తున్నారు. వ్యక్తిగత అంశాలపైనా సలహాలు ఇస్తున్నారు. కర్నూలులో హెలికాప్టర్ వద్ద ఆహ్వానం పలికినప్పుడు బాగా బరువు తగ్గావు అని లోకేష్‌ను అభినందించారు. లోకేష్ పై ప్రధాని మోదీ.. కూటమిలో పార్టీ నేత అయినందునే అభిమానం చూపిస్తున్నారని అనుకోలేము. వారసుడు అనే వ్యతిరేకతను మోదీ తుడిచేసుకున్నారని ఆయన సామర్థ్యాన్ని గుర్తించారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. చంద్రబాబు తర్వాత లోకేష్ నాయకత్వాన్ని అన్ని రకలుగా మోదీ గుర్తిస్తున్నారా అన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. జరుగుతన్న సంఘటనలు దానిని బలపరుస్తున్నాయి కూడా..,!ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూడాలి. పొత్తులతో పార్టీలను నడుపుతున్నప్పుడు.. మిత్రుల మనోభావాలను పట్టించుకోవాలి. పవన్ కల్యాణ్ నిర్ద్వందంగా చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారు. ఇంకో 15 ఏళ్లైనా ఆయన నేతృత్వంలో పనిచేయడానికి సిద్ధమే అన్నట్లు మాట్లాడుతున్నారు. పవన్ కల్యాణ్ అలా అంటున్నారుని కానీ.. ఆయన పార్టీ క్యాడర్ మాత్రం ఆయన్ను ఎప్పుడు సీఎంగా చూద్దామా అన్న ఆతృతలో ఉంది. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వారికి నచ్చడం లేదు కూడా .. ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూస్తే.. పవన్ చంద్రబాబు నాయకత్వాన్ని అన్నారు కానీ.. టీడీపీ నాయకత్వం అనలేదు. అంటే టీడీపీలో ఎవరైనా అని చెప్పలేదు. అదే సమయంలో లోకేష్‌పైన వ్యతిరేకత కూడా వ్యక్తం చేయలేదు. ఆయనతో చాలా సోదర, సుహృద్భావ రిలేషన్‌ను కొనసాగిస్తున్నారు. అంతేకాదు.. మరికొన్ని మంత్రిత్వ శాఖలను లోకేష్ నిర్వహించగలరు అని చెప్పడం ద్వారా ఆయన కూడా లోకేష్‌కు ఎలివేషన్ ఇస్తున్నట్లే అనుకోవచ్చు. ప్రస్తుతానికి అమరావతి, పోలవరం, విశాఖ ఆర్థిక రాజధాని, రాయలసీమ ఇండస్ట్రియల్ కేపిటల్ అనే స్పష్టమైన ఫోకస్‌తో కూటమి నడుస్తోంది. చంద్రబాబు నాయకత్వం విషయంలో కూటమిలో వాళ్లకు ఇసుమంతైనా వ్యతిరేకత లేదు. కాకపోతే.. ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు.. ప్రధాని స్థాయి వాళ్లు స్పందనలు లోకేష్ ప్రాధాన్యతను పెంచాయి. అందుకే ఆయన ఫ్యూచర్ లీడర్ అనే చర్చకు దారితీశాయి.

# వైజాగ్ లో రహేజ పెట్టుబడులు

విశాఖపట్టణం, అక్టోబరు 18, విశాఖలో ఇదివరకే గూగుల్, టీసీఎస్ డేటా సెంటర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాయి. పలు కొత్త సంస్థలు, ఐటీ కంపెనీలు నగరానికి వస్తే త్వరలోనే విశాఖ రూపురేఖలో మారనున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాణ సంస్థ కె.రహేజా కార్పొరేషన్ విశాఖలో ఇన్వెస్ట్ చేయడానికి నిర్ణయం తీసుకుంది. విశాఖలో త్వరలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లు, ఐటీ సంస్థలకు అవసరమైన వాణిజ్య, నివాస భవనాల సముదాయాలు నిర్మించేందుకు రహేజా సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వస్తుందిఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి వీలుంటుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ రూ.2,172.26 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. మధురవాడ ఐటీ హిల్ నంబరు–3లో 27.10 ఎకరాలు భూమిని ప్రాజెక్టు కోసం కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 9,681 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని రహేజా సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనలో పేర్కొంది.విశాఖలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఇటీవల ఢిల్లీలో సంస్థ ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గూగుల్ సంస్థ ఏపీలో ఏకంగా 1.33 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రారంభంతో పలు ఐటీ, దాని అనుబంధ సంస్థలు నగరానికి రాబోతున్నాయి. ఈ సంస్థల ఏర్పాటుకు ఆఫీసు స్థలాలు కావాలి. ప్రస్తుతం మిలీనియం టవర్ 1, 2లో సుమారు 6 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలం టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలకు కేటాయించారు. విశాఖకు కొత్తగా రాబోతున్న కంపెనీలకు కార్యాలయ స్థలాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రహేజా సంస్థ చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఆఫీసు కార్యాలయాల కోసం అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే భారీ ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి దోహదపడనుంది.మొదటి దశలో 2028 నాటికి వాణిజ్య భవనాలను, నివాస సముదాయాలను 2030 నాటికి పూర్తి చేయాలని రహేజా సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పనుల కోసం రూ.663.42 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. ఫస్ట్ ఫేజ్ ప్రాజెక్టు పనులతో 9.59 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి రానుందిరెండో దశలో 2031 నాటికి వాణిజ్య భవనాలను, 2035 నాటికి నివాస సముదాయాలను పూర్తిచేసేందుకు రహేజా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రెండో దశలో రూ.1,418.84 కోట్లు వెచ్చించనుంది. తద్వారా 19.06 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి తెస్తామని సంస్థ ఏపీ ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనల్లో పేర్కొంది.

## నల్గొండలో బస్సులు బంద్

నల్గొండ బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బంద్ కొనసాగుతుంది. శనివారం ఉదయాన్నే అన్ని ఆర్టీసీ బస్సు డిపోల ముందు బీసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడంతో ఒక్క ఆర్టీసీ బస్సు కూడా రోడ్లమీదకి రాలేదు. దీంతో పలుచోట్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు వ్యక్తిగత వాహనాలతో రోడ్లమీదకు వచ్చిన వాహనదారులను నకిరేకల్ బైపాస్ రోడ్డులో టిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ కారణంగా చాలాసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిరసనకారులు హైవే మీద టైర్లను వేసి కాల్చివేశారు.

# ప్రతీ పనికి ఓ రేటు... ఆ జిల్లాకే సపరేట్... దొరకని దొరలు చాలా శాఖల్లో అనేక మంది..?

కాకినాడ, అక్టోబరు 18, కోనసీమ జిల్లాల పునర్విభజన తరువాత వేగంగా అభివృద్ధి చెందుతోంది కోనసీమ ప్రాంతం.. ఈక్రమంలోనే ఇక్కడ భూముల రేట్లకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి.. దీంతో ముఖ్యంగా రెవెన్యూ శాఖలో లంచావతారాలు మితిమీరిపోయి ఆర్జీదారుల నుంచి దండుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. వీఆర్ఏ స్థాయి నుంచి తహసీల్దార్ స్థాయి వరకు అన్నిచోట్ల లంచాలు లేనిదే ఏ పని అవ్వడం లేదంటున్నారు దరఖాస్తుదారులు. అటు జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి అవుతుండగా ఈ గ్రామాల పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు కూడా ఇదే తరహా అవినీతి లీలలు సాగిస్తున్నారంటున్నారు. ఇక జిల్లా కేంద్రమైన అమలాపురం టౌన్ ప్లానింగ్, అర్బన్ డెవలప్మెంట్, రూరల్ డెవలప్మెంట్ ఇలా అనేక శాఖల్లో అవినీతి జోరందుకుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి బలం చేకూరుస్తూ ఇటీవల కాలంలో ఒక్క అంబేద్కర్ కోనసీమ ప్రాంతంలోనే ఏసీబీ అధికారుల దాడుల్లో అడ్డంగా బుక్కయిపోతున్నవారు కోనసీమ ప్రాంతం వారే ఉండడం విస్మయానికి గురిచేస్తోంది. ఏసీబీ అధికారులు వలకు ఓ పెద్ద అవినీతి చేప చిక్కింది. అమలాపురం తహసీల్దార్ గా పనిచేస్తున్న పి.అశోక్ ప్రసాద్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికి పోయాడు.. రాజమండ్రి సమీపంలోని రాజవోలుకు చెందిన గంధం దుర్గా కొండలరావు తండ్రి గంధం సత్యనారాయణ అమలాపురం రూరల్ జనుపల్లిలో 15 సెంట్లు భూమిని గతంలో కొనుగోలు చేశారు. ఈ భూమిని విక్రయించేందుకు కొలతలు అవసరం కాగా దీని నిమిత్తం దుర్గా కొండల రావు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే కొలతలు నిర్వహించాలంటే రూ.లక్ష ఇవ్వాలంటూ తహసీల్దార్ డిమాండ్ చేశాడు. చివరకు రూ.50 వేలు ముందస్తుగా ఇవ్వాలని, కొలతలు పూర్తయ్యాక మిగిలిన రూ.50 వేలు ఇవ్వాలని సూచించడంతో లంచం ఇవ్వడం ఇష్టంలేని ఫిర్యాదుదారుడు దుర్గా కొండలరావు రాజమండ్రి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

దుర్గా కొండలరావు నుంచి ఇదే తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్గా పని చేస్తోన్న వీఆర్ ఏ రాము రూ.50 వేలు తీసుకుని తహసీల్దార్ అశోక్ ప్రసాద్కు ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా ఇద్దరూ దొరికి పోయారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్ అశోక్ ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ రాముపై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది.. లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల్లో వణుకు మొదలయ్యింది.. ఇటీవల కాలంలోనే తనకున్న పొలాన్ని మ్యుటేషన్ చేసి ఇచ్చేందుకు ఉప్పలగుప్తం మండలం చల్లపల్లికి చెందిన ఓ రైతు నుంచి అదే గ్రామ వీఆర్వోగా పనిచేస్తున్న వీఆర్వో రూ.20 వేలు డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేను. ఎంతో కొంత ఇస్తాను అని చెప్పినా రేపు రా.. మాపు రా.. అంటూ కాలం గడుపుతున్న వీఆర్వోపై విసుగెత్తని సదరు ఫిర్యాదుదారుడు రాజమండ్రి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సదరు వీఆర్వో తన స్వగ్రామం అయిన సామంతకుర్రు తీసుకువచ్చి లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో నేరుగా ఏసీబీ అధికారులు ఫిర్యాదుదారుడ్ని తీసుకుని వెళ్లి లంచం ఇస్తున్న సమయంలో అడ్డంగా బుక్ చేశారు.రెండు నెలల క్రింతం ఆలమూరు మండలంలో మహిళా సబ్ రిజిస్టర్ ఒకరు ఇలానే లంచం సొమ్ము తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా బుక్కయ్యాడు. మూడు నెలల క్రితం రావులపాలెం పోలీస్ స్టేషన్లో సీఐ, అంతకుముందు ఏడాది క్రితం ఎస్సై ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. రాజోలు నియోజకవర్గం పరిధిలోని సఖినేటిపల్లిలో వీఆర్వో రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని కాట్రేనికోన మండలంలో ఓ వీఆర్వో లంచం సొమ్ము తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కాడు.. ఇలా మొత్తం మీద అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతంలో వరుసగా లంచావతారాలు దొరికిపోవడం చర్చనీయాంశం అవుతోంది.. లంచం ఇస్తేనే కానీ ఫైల్ను పక్కకు కూడా జరపని లంచావతరాలు ప్రభుత్వ శాఖలో తిష్టవేసుకుని ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.. అందులోనూ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా ఏర్పడ్డాక భూముల రేట్లు ఆకాశంలోకి ఎగబాకడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పన విషయంలోనూ అభివృద్ధి పథంగా ముందుకు వెళ్తున్న పరిస్థితి కనిపిస్తోందని, ఈక్రమంలోనే అవినీతివైపు ప్రభుత్వ ఉద్యోగులు అర్రులు చాస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణానికి ఆనుకుని ఉన్న గ్రామాల్లో అయితే కొంతమంది రెవెన్యూ శాఖలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పట్టణంలోని టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు, కొంతమంది సబ్ రిజిస్ట్రార్ ఇలా భూ సంబంధిత వ్యవహారాలు చూసే శాఖల్లోని అధికారులు చాలా మంది లంచాల సొమ్ముకు అలవాటు పడి ప్రతీ పనిలోనూ బల్లకింద చేయిచాపే పరిస్థితి కనిపిస్తోందంటున్నారు.

# చెరువులో మహిళ మృతదేహం లభ్యం





సిద్దిపేట ములుగు మండలం తునికిబొల్లారం అయ్యప్ప చెరువులో అనుమానాస్పద స్థితిలో మహిళా మృత దేహం లభ్యం అయింది. మృతురాలు వర్గల్ మండలం మీనాజీ పేట్ కి చెందిన మంకని బాలమణి(50) గా గుర్తించారు పోలీసులు. నల్లటి కవర్ తో కప్పి ఉన్న మృత దేహం ను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హత్య చేసి చెరువులో పడవేసినట్లుగా అనుమానిస్తున్నారు. ములుగు ఎస్సై విజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్ కు అగ్ని పరీక్ష



హైదరాబాద్, అక్టోబరు 18, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ జోరు పెంచింది. అధికారంలో ఉన్నాం కాబటి తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. హస్తం పార్టీకి ఇది సామాన్య పోరు కాదు, స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రతిష్టకు సంబంధించిన యుద్ధరేఖగా రూపుదిద్దుకుంది. పార్టీ అంతర్గత విభేధాలు, అసంతృప్తిని కట్టడి చేసిన రేవంత్ ఈ ఎన్నికను నాయకత్వ సమర్థతకు నిదర్శనంగా చూపించాలని భావిస్తున్నారు.రేవంత్రెడ్డి "ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుస్తాం" అన్న ధీమాలో ఉన్నా, పార్టీ లోపల కొంత అనిశ్చితి స్పష్టంగా ఉంది. ఆయన రాజకీయ చాణక్యంతో తాత్కాలికంగా విభేదాలను అణగదొక్కారు. కానీ ఓటమి సంభవిస్తే, ఆ అసంతృప్తులు మళ్లీ తలెత్తే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఫలితం ప్రతికూలంగా వస్తే, దానిని ఆధారంగా చేసుకుని అంతర్గత వర్గాలు రేవంత్ నాయకత్వంపై ప్రశ్నలు లేపే సూచనలు ఉన్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్రెడ్డికి ధైర్యం రాలేదని రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి. జూబ్లీహిల్స్లో విజయం సాధించగలిగితే మాత్రమే ఆయన రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు మార్గం సుగమమవుతుందని భావిస్తున్నారు. వీటిలో రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ పరికరంగా ఉపయోగించే వ్యూహం కూడా దృష్టిలో పెట్టుకున్నారు.ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ బీసీ వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలోకి దింపింది. అదే సమయంలో ఎంఐఎం పార్టీ పూర్తి సహకారం ఇవ్వడం కాంగ్రెస్ లెక్కల్లో కీలక పాత్ర పోషిస్తోంది. "బీసీ ప్లస్ ముస్లిం మైనారిటీ కాంబినేషన్ ప్లస్ అధికారం" అనే రేవంత్ వ్యూహం జూబ్లీహిల్స్లో ఎన్నికా సమీకరణాన్ని మార్చగలదని ఆయన విశ్వసిస్తున్నారు. ఈ రెండు వర్గాలు చురుకుగా మద్దతిస్తే వైపు కాంగ్రెస్కే లాభమని పార్టీ అంచనా.బీఆర్ఎస్ ఇప్పటికే తన అభ్యర్థిని ప్రకటించినా, ఆ అభ్యర్థికి పెద్దగా ప్రజా స్పందన లభించకపోవడంతో ఆ పార్టీ యంత్రాంగం నిశ్శబ్దంగా ఉంది. భాజపా మరింత ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం వల్ల, తమ వద్ద బలమైన నాయకత్వం లేకపోవడానికే సంకేతమని కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. ఈ రెండు పార్టీలు మౌనంగా ఉండటమే కాంగ్రెస్కు దూకుడు పెంచే అంశంగా మారింది.జూబ్లీహిల్స్లో విజయం సాధిస్తే రేవంత్రెడ్డి నాయకత్వం మరింత బలపడుతుంది. అదే ఓటమి వస్తే అంతర్గత వ్యతిరేక శక్తులు తిరిగి మేల్కొని, ఆయన అధికార కుర్చీని సవాలు చేసే అవకాశం ఉంది. అందుకే ఈ ఉపఎన్నిక ఫలితం కేవలం నియోజకవర్గ స్థాయి వ్యవహారం కాదు రాష్ట్ర కాంగ్రెస్ భవిష్యత్తును నిర్ణయించే మలుపు. జూబ్లీహిల్స్ ఓటు రేవంత్రెడ్డి వ్యక్తిగత నాయకత్వంపై ప్రజా తీర్పుగా మారబోతోంది. గెలిస్తే ఆయనకు కొత్త ఆరంభం, ఓడితే పార్టీ దిశను సవాలు చేసే మలుపు

# కొండాను కాపాడిన బీసీ నినాదం



వరంగల్, హైదరాబాద్, అక్టోబరు 18, తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో ఇరుక్కోవడం, తర్వాతా ఆ వివాదం సద్దుమణగడం కొంతకాలం నుంచి రివాజుగా మారింది. అయితే, మాజీ ఓఎస్టీ సుమంత్ వ్యవహారం ఆమె పదవీ గండం వరకు దారి తీసింది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వదవి నుండి సురేఖ ను తప్పించాలన్న గట్టి పట్టుదలతో ఉన్నారన్న వార్తలు వచ్చాయి. ఇదే పరిస్థితుల్లో కొండా సురేఖ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పిలిచి మాట్లాడడం జరిగింది. మాజీ ఓఎస్డీ సుమంత్ దక్కన్ సిమెంట్ ప్రతినిధులను గన్ పెట్టి బెదిరించారన్న ఆరోపణలు వచ్చాయి. ఇదే క్రమంలో సుమంత్ ను విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ పోలీసులు కొండా సురేఖ నివాసానికి రావడం, అక్కడ సురేఖ కుమార్తే సుష్మిత వారిని అడ్డగించడం జరిగింది. ఈ సందర్భంలో సుష్మిత సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయంగా మారాయి. గతంలోను సినీ ప్రముఖుడిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, మంత్రులతోను, వరంగల్ జిల్లా నేతలతోను ఉన్న విబేధాలు కారణంగా ఆమెను పదవి నుండి తొలగిస్తారన్న ప్రచారం బాగా సాగింది. ఏకంగా తనపైన, తన కుటుంబ సభ్యులపైన క్యాబినెట్ మంత్రిగా ఉండి కొండా సురేఖ, ఆమెతో పాటు సుష్మిత ఎలా వాఖ్యలు చేస్తారని సీఎం ఇతర మంత్రుల వద్ద వాపోయినట్లు సమాచారం. ఏ చర్య తీసుకోకుండా ఉంటే అది తన సమర్థత పైన, తన విశ్వసనీయతపైన అది ప్రభావం చూపిస్తుందని హై కమాండ్ తో కూడా వాదించినట్లు తెలిసింది.హైకమాండ్ సైతం పలు మార్లు వివాదాల్లో కొండా సురేఖ పేరు వినపడటం తమకు తలనొప్పిగా ఉందన్న అభిప్రాయంలో ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ ఇంటి వద్ద భద్రత తగ్గించడం, ఆమె శాఖ ఫైళ్లన్నింటిని సీఎం తెప్పించారన్న వార్తలు వచ్చాయి. ఇక వేటు మంత్రి పదవి నుండి కొండా సురేఖ ను తొలగించడం ఖాయమన్న వార్తలు వచ్చాయి. అయితే ఆ తర్వాత సీన్ మారిపోయింది. కొండా వివాదం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ ల వద్దకు చేరింది. క్యాబిటెన్ మీటింగ్ ఉన్నప్పటికీ కొండా సురేఖను పార్టీ అధిష్టానం పిలిచి ఈ వివాదంపై చర్చించింది. ఈ వివాదాన్ని తాను హైకమాండ్ కే వదిలేస్తున్నానని, వారే దీన్ని పరిష్కరిస్తామని హమీ ఇచ్చినట్లు ఆ సమావేశం ముగిసాక మీడియా ముందు తెలిపింది. వేటు తప్పదన్న తరుణంలో కొండా సురేఖను రెండు కారణాలు కాపాడాయని తెలుస్తోంది.హిందుత్వ ఎజెండాతో బీ?జేపీ దేశంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకుంటుంటే, దానికి విరుగుడుగా కాంగ్రెస్ పార్టీ బీసీ నినాదం ఎత్తుకుంది. అందుకు తొలి ప్రయోగ శాల తెలంగాణ రాష్ట్రం అయింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపట్టింది. కోర్టుల్లో ఇది నానుతున్నా ప్రజల్లోకి మాత్రం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పెద్ద ఎత్తును ఆ పార్టీ తీసుకెళ్తోంది. రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఈ బీసీ మంత్రం తమ పార్టీని కేంద్రంలోను, అధికారంలోను తీసుకువస్తుందన్న ఆశతో హస్తం నేతలు ఉన్నారు. ఈ క్రమంలో క్యాబినెట్ లో బీసీ మహిళా మంత్రి అయిన కొండా సురేఖను తొలగిస్తే పార్టీకి చెడ్డ పేరు వస్తుదన్న ఆలోచనతో రేవంత్ రెడ్డి పట్టుబట్టినా అధిష్టానం మాత్రం నో చెప్పినట్లు సమాచారం.బీసీ నినాదంతో కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా చర్చ లేవనెత్తుతుంటే క్యాబినెట్ లో ఉన్న బీసీ మహిళా మంత్రిని తొలగిస్తే అది మరింత వివాదం అవుతుందన్న ఆలోచనలో హైకమాండ్ పెద్దలు ఉన్నట్లు అర్థం అవుతుంది. కొండా సురేఖను తొలగిస్తే రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గం బీసీలే. ఈ తొలగింపు వ్యవహారం వారికి పార్టీపై నెగిటెవ్ సంకేతాలు పంపుతుందన్న నిర్ణయానికి కాంగ్రెస్ పెద్దలు వచ్చినట్లు సమాచారం. కొండా సురేఖను పదవి నుండి తొలగిస్తే బీసీలపై ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అన్న విమర్శను బీసీ సంఘాల నుండి అటు ప్రతిపక్షాల నుండి ఎదుర్కోకక తప్పని పరిస్థితి వస్తుందన్న భయంతోనే కాంగ్రెస్ హైకమాండ్ రేవంత్ రెడ్డి పట్టుబట్టినా వద్దని వారించినట్లు సమాచారం.మరో వైపుఈ వివాదాన్ని ఇప్పటికే కొండా సురేఖ వర్గీయులు బీసీ వర్సెస్ రెడ్ల మధ్య పోరుగా అభివర్ణించడాన్ని కూడా అధిష్ఠానం దృష్టికి వచ్చి కొండా సురేఖపై ఎలాంటి చర్యకు పచ్చజెండా ఊపలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో పాటు మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రతీ చోట మాట్లాడుతోంది. అలాంటిది క్యాబినెట్ నుండి మహిళను తప్పించడం కూడా మహిళలకు తప్పుడు సంకేతాలు పంపుతుందన్న ఆలోచన పార్టీ పెద్దలు చేసినట్లు హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు. ఇన్ని మైనస్ పాయింట్లు ఉండటంతో ఈ వివాదానికి ప్రస్తుతం ఫుల్ స్టాప్ పెట్టాలని పార్టీ హైకమాండ్ సీఎం రేవంత్ కు, మంత్రి కొండా సురేఖకు సర్దిచెప్పినట్లు చెబుతున్నారు.బీసీ మంత్రి కావడం వల్ల కొండా సురేఖను పదవి నుండి తప్పించకపోవడానికి ప్రధాన కారణం అయితే, రెండో కారణం కొండా సురేఖ కుమార్తె సుష్మిత వ్యాఖ్యలు కూడా ప్రధాన కారణంగా మారింది. మాజీ ఓఎస్టీ సుమంత్ గన్ పెట్టి బెదిరించారన్న ఆరోపణలపై ఆమె మీడియా ముందు మాట్లాడుతూ ఈ వివాదంలోకి సీఎం రేవంత్ రెడ్డిని లాగడం ఇక్కడ కీలక మలుపుగా చెప్పవచ్చు. పోలీసులు చెబుతున్నట్లు సుమంత్ గన్ తో బెదిరించిన వ్యవహారం అంతా సీఎం సన్నిహితుడైన రోహిన్ రెడ్డి కార్యాలయంలోనే జరిగింది మీడియా ముందు చెప్పడంతో దీంట్లో సీఎం ను భాగస్వామ్యుడ్ని చెసినట్లయింది. సీఎం రేవంత్ రెడ్డినే గన్ ఇచ్చి పంపారు అన్న వ్యాఖ్యలు తెలంగాణ వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అంతే కాకుండా సీఎం సోదరులు దందాలు చేస్తున్నారని, వారికి పోలీస్ భద్రత ఎందుకన్న సుష్మిత వ్యాఖ్యలు సీఎంను ఇరకాటంలో పడవేశాయి. అంతే కాకుండా ఢిల్లీలో తన తల్లిని పార్టీ అధ్యక్షుడు ఖర్గే ముందే అవమానించారని చెప్పడం కూడా కొన్ని వర్గాల్లో కొండా సురేఖకు సింపతీని అందిచాయి.సుమంత్ వ్యవహారం సాగదీసి విచారణ జరిపితే అక్కడ రోహిన్ రెడ్డి పైన కూడా విచారణ జరపాలన్న డిమాండ్ కొండా వర్గం నుండి రావచ్చు. ఇది రాజకీయంగా సీఎంకు ఇబ్బదికరంగా మారవచ్చు అన్న కారణంతో హై కమాండ్ కూడా దీన్ని ఇంతటితో వదిలేయాలని ఇరు వర్గాలకు చెప్పినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డే తన తల్లిపై కుట్రకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించడంతో అటు ప్రజల్లోను సీఎం రేవంత్ వ్యవహారంపై ఆలోచించక తప్పని పరిస్థితి ఏర్పడింది. మరో వైపు మంత్రి పదవి నుండి తప్పించడానికి రెడ్డి మంత్రులు కుట్ర చేస్తున్నారన్న మరో ప్రధాన ఆరోపణ రాష్ట్రంలో కుల పంచాయతీకి తెరలేపినట్లయింది. ఇదే కాకుండా టెండర్ల విషయంలోను తమ వర్గానికి అప్పగించడంలో మంత్రులు జోక్యం చేసుకుంటున్నారన్న అంశాన్ని కూడా సుష్మిత మీడి?య ముందు చెప్పడం పార్టీకి ఇబ్బంది కలిగించేలా పరిణమించాయి. ఈ క్రమంలోనే కొండా సురేఖ మీడి?య ముందు మాట్లాడుతుందని సమాచారం బయటకు రాగానే దీన్ని ఇంతటితో ఆపకపోతే పార్టీకి చెడ్డపేరు రావడం ఖాయమన్న ఆలోచనలతో హైకమాండ్ రంగంలోకి దిగింది. పార్టీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ ఇరు వర్గాలకు సర్దిచెప్పి ప్రస్తుతానికి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టడం జరిగింది.అయితే ఏది ఏమైనా కొండా సురేఖ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి మధ్య తగాదా ప్రభుత్వంలోని లుకలుకలను బయటపెట్టింది. మంత్రుల మధ్య విబేధాలు ఈ వ్యవహారంతో రచ్చకెక్కాయి. అవినీతి, బెదిరింపులు జరుగుతున్నాయన్న మచ్చ కాంగ్రెస్ సర్కార్ పై పడింది. అయితే రానున్న కాలంలో ఈ వివాదాలు, సమస్యలకు రేవంత్ సర్కార్ ఎలా ముగింపు ఇస్తుందో వేచి

## నవీన్ యాదవ్ విజయం ఖాయం

## కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని పీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ విజయానికి రేపటినుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించనున్నట్టు ఆయన ప్రకటించారు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు నియోజవర్గానికి చెందిన పార్టీ యువ నాయకుడు శివ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి కేపీహెచ్బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఇన్చార్జి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై శివ చౌదరికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవస్థలను ధ్వంసం చేసి అభివృద్ధి అన్నది లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు వీరందరికీ రమేష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ రిజర్వేషన్ కు తాము కట్టుబడి ఉన్నామన్నారు బీసీ బంధుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బంద్

కరీంనగర్ శనివారం వేకువజామున్నే రోడ్లపైకి వచ్చిన బీసీ సంఘాలు, కాంగ్రెస్ వామపక్ష పార్టీల నేతలు బంద్ నిర్వహించారు. బంద్ సందర్భంగా 11 డిపోల నుంచి ఆర్టీసీ బస్సులు కదలలేదు. బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పలేదు. వేములవాడ లో బైక్ పై తిరుగుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బంద్ ను పర్యవేక్షించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై బంద్ కు సహకరించాలని వర్తక వ్యాపార సంస్థలను ఆది శ్రీనివాస్ కోరారు. వ్యాపార సంస్థలు, హోటళ్ళు, విద్యాసంస్థలు స్వచ్చందంగా బంద్ పాటించాయి. అత్యవసర సేవలు మినహా అన్ని బంద్ అయ్యాయి. కరీంనగర్ బస్ స్టేషన్ వద్ద ఇన్ గేట్, ఔట్ గేట్ వద్ద కాంగ్రెస్ వామపక్ష పార్టీల నాయకులు బైఠాయించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేసారు.

# అమెరికాకు భారీగా తగ్గిన ఎగుమతులు

హైదరాబాద్, అక్టోబరు 18,ఒకప్పుడు అమెరికా ప్రయాణం అంటే ఎంతో ఇష్టపడిన వారు.. ఇప్పుడు భయపడి పోతున్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాల భయంతో అక్కడికి వెళ్లి ఎందుకు చాలామంది నిరాసక్త వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై 50% టాక్స్ విధించినట్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ టాక్స్ బాధ ఎందుకు అని.. కొందరు ఎగుమతులు చేయడం లేదు. ఇందులో భాగంగా గత ఏడాది కంటే ఇప్పుడు ఎగుమతుల శాతం భారీగా పడిపోయింది. భారత్ నుంచి అమెరికాకు ఆభరణాలు, ఔషధ ఉత్పత్తులు, టెక్స్టైల్ అండ్ గార్మెంట్లు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, వ్యవసాయ ఆహార ఉత్పత్తులు వంటివి ఎగుమతి అవుతూ ఉంటాయి. అయితే గత ఏడాది కంటే ఇప్పుడు ఎంతవరకు తగ్గింది? అనేది తెలుసుకుందాం..2024 సంవత్సరంలో భారత్, అమెరికాల మధ్య 79.44 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు సమాచారం. అయితే గత ఏడాది కంటే ఇప్పుడు అమెరికాకు ఎగుమతుల శాతం తగ్గినట్లు తెలుస్తోంది. 2024 ఆగస్టు నెలలో భారత్ నుంచి అమెరికాకు 6.86 మిలియన్ డాలర్లు ఉండగా.. 2025 ఆగస్టు నెలలో 6.86 డాలర్లు కొనసాగింది. అయితే ఎగుమతుల శాతం గత ఏడాది కంటే ఇప్పుడు 7.15 శాతం పెరిగింది. 2024 సెప్టెంబర్ నెలలో భారత్ నుంచి అమెరికాకు 5.46 బిలియన్ డాలర్లు ఉండగా.. 5.46 బిలియన్ డాలర్గా నమోదయింది. అయితే గత ఏడాది సెప్టెంబర్ తో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబర్ 11.7 శాతం ఎగుమతులు తగ్గాయి. ఆగస్టు 27 నుంచి డోనాల్డ్ ట్రంప్ ఎగుమతులపై 50 శాతం సుఖాలు విధించిన నేపథ్యంలో ఎగుమతుల శాతం తగ్గిపోయింది.భారత్ నుంచి అమెరికాకు అనేక రకాల వస్తువులు ఎగుమతులు అవుతూ ఉంటాయి. భారత ఔషధ కంపెనీలో సుమారు 40 శాతం వరకు అమెరికాకే వెళ్తాయి. అమెరికా రిటైల్ మార్కెట్లో భారత టెక్స్టైల్ కు స్థిరమైన డిమాండ్ ఉంది. అందుకే ఇక్కడ ఉత్పత్తి అయిన రెడీమేడ్ వస్త్రాలు, కాటన్, సిల్కు ఉత్పత్తులు ఎక్కువగా అమెరికాకు వెళ్తుంటాయి. అలాగే భారతదేశానికి చెందిన ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో వంటి సంస్థలు అమెరికా కంపెనీలకు భారీగా సేవలు అందిస్తూ ఉంటాయి. సాఫ్ట్వేర్ తో పాటు ఐటీ కన్సల్టింగ్ సేవలను కూడా అమెరికా వినియోగించుకుంటుంది. ఇక భారత్లో ఉత్పత్తి అయిన ఆటోమొబైల్ భాగాలు, యంత్రాలు, విద్యుత్ పరికరాలు అమెరికాకు ఎక్స్పోర్ట్ అవుతూ ఉంటాయి.భారత్ వ్యవసాయ ఆధారిత దేశం అని తెలిసిన విషయమే. దీంతో ఇక్కడ ఉత్పత్తి అయిన వ్యవసాయ ఆధారిత వస్తువులు అమెరికాకు ఎక్కువగా వెళుతుంటాయి. వీటిలో బాస్మతి బియ్యం, మసాలాలు, మిరియాలు, టీ కాఫీ వంటి వాటితోపాటు సముద్రపు చేపలు, ఫ్రాన్స్ ఎక్కువగా ఎక్స్పోర్ట్ అవుతూ ఉంటాయి. అలాగే మొబైల్ భాగాలు, సర్క్యులేట్ బోర్డులు కూడా అమెరికా భారత్ నుంచి తెప్పించుకుంటుంది. అయితే భారత్కు చెందిన అన్ని వస్తువులపై అమరిక 50% సుంకాలు విధించిన తర్వాత వీటి ఎగుమతులు తగ్గిపోయాయి.

# బాత్ రూమ్ లైట్ లో కెమెరా అడ్డంగా చిక్కిన ఓనర్

హైదరాబాద్, అక్టోబరు 18, : హైదరాబాద్లో షాపింగ్ మాల్స్ ట్రైల్ రూమ్లో సీసీ కెమెరాలు పెట్టి అడ్డంగా దొరికిపోయిన ఘటనలు అనేకం, ఆ తరువాత లేడిసీ హాస్టల్స్ , కాలేజి హాస్టల్స్ బాత్ రూమ్ లో సైతం సీసీ కెమెరాలు పెట్టి బుక్కైన సందర్భాలు అనేకం. అయితే తాజాగా హైదరాబాద్ లో అద్దె ఇంటి ఓనర్లు కొందరు బరితెగించి, ఏకంగా టెనెంట్స్ బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు పెడుతున్నారు. తాజాగా మధురానగర్ పీఎస్ పరిధిలోని జవహార్ నగర్ లో వెలుగు చూసిన ఘటన హైదరాబాద్ నగరంలో పెను సంచలనంగా మారింది. జవహార్ నగర్ లోని అశొ?క్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్నవారి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. జవహార్ నగర్లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఫ్యామిలీని టార్గెట్ చేశాడు. వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి బాత్ రూమ్ లో సీసీ కెమెరా పెట్టాలని ఫిక్స్ అయ్యాడు. భార్య భర్తలిద్దరూ ఉదయం ఉద్యోగాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి రావడం గమనించాడు. ఈనెల 4వ తేదీన బాత్ రూమ్ లో హోల్డర్స్ మార్చాలి కొత్త హోల్డర్స్ వేయాలంటూ చెప్పి , ఇంటి తాళం తీసుకున్నాడు అశోక్. బాత్ రూమ్ లో లైట్ లోపల సీసీ కెమెరా అమర్చేందుకు ఎలక్ట్రీషియన్ చింటూ సహాయం తీసుకున్నాడు. హోల్డర్ మార్చి, బోల్డర్ లోపల సీసీ కె?మెరా అమర్చారు. సీసీ కెమెరా అమర్చడంతో స్క్రూలు పట్టకపోవడంతో , చుట్టూ టేప్ వేశారు. ఒక్క స్క్రూ మాత్రం బిగించి వదిలేశారు. అలా బాత్ రూమ్ లో ఉన్న బల్బుకు అమర్చిన సీసీ కె?మెరాను ఫోన్ కు అనుసంధానం చేసి, బాత్ రూమ్ లో మహిళ స్నానం చేసే సమయంలో వీడియోలు ఫోన్ లో చూసేవాడు. అలా ఫోన్ లో చూసిన వీడియోలను రికార్డ్ చేసేవాడు. ఇలా బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను గుట్టుచప్పుడు కాకుండా రికార్ట్ చేసేవాడు ఇంటి యజమాని అశోక్ యాదవ్.ఈనెల 4వ తేదీ నుంచి బాత్ రూమ్ బల్బులో సీక్రెట్ గా అమర్చిన సీసీ కెమెరా ద్వారా వీడియోలను ఎలక్ట్రీషియన్ చింటూకు సైతం షేర్ చేసేవాడని సమాచారం. ఇలా గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను ఫోన్ చూస్తూ శునకానందం పొందేవాడు ఇంటి ఓనర్ అశోక్ యాదవ్. ఈనెల 13వ తేదీన బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న సమయంలో సీసీ కెమెరా అమర్చిన బల్బు హోల్డర్ నుంచి లైట్ బ్లింక్ అవ్వడం గమనించిన టెనెంట్ ఫ్యామిలీ వెంటనే ఈ విషయాన్ని ఓనర్ కు చెప్పారు. ఇందులో సీసీ కెమెరా పెట్టినట్లు నాకు తెలియదు, ఎలక్ట్రీషియన్ చింటూను అడుగుతానిని చెప్పడంతో, అనుమానం వచ్చిన టెనెంట్ ఫ్యామిలీ షీటీమ్ ను ఆశ్రయించారు. షీటీమ్ రంగంలోకి దిగడంతో బాత్ రూమ్ కెమెరా బాగోతం వెలుగు చూసింది. ఇంటి ఓనర్ అశోక్ ను అదుపులోకి తీసుకున్న షీటీమ్ తమదైన స్టైల్ లో విచారిస్తున్నారు.కేసును మధురానగర్ పిఎస్ కు బదిలీ చేయడంతో ,కేసులో మరో నిందితుడు ఎలక్ట్రీషియన్ చింటూ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి, మొత్తానికి పాత్రదారి చింటూని సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా రికార్డ్ చేసిన వీడియోలను ఏదైనా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నారా, వివాహిత ప్రైవేటు వీడియోలను ఏం చే?సేవారు అనే విషయాలనను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు మధురానగరక్ పోలీసులు. ఇలా ఇంటి ఓనర్ కదా అని నమ్మి ఇంటి తాళాలు ఇస్తే ,ఏకంగా బాత్ రూమ్ బల్బులో సీసీ కెమెరాలు పెట్టిన తీరు అద్దెకు ఉండే కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# రోడ్లపైనే మొక్కజొన్న

వరంగల్, అక్టోబరు 18, రోడ్లపై మొక్కజొన్న పంటలు ఏంటి అనుకుంటున్నారా... నిజమే పంట పొలాల్లో పండించిన మొక్కజొన్న పంట రోడ్లపై కి ఎక్కుతుంది. మహమ్మదాబాద్ మండల పరిధిలో ఎన్ హెచ్ 167 రోడ్డు పక్కనే ఉన్న సర్వీస్ రోడ్లపై కొందరు రైతులు పండించిన మొక్కజొన్న పంట రోడ్లపై ఆరబెడుతున్నారు. ఇక్కడ వర కు బాగానే ఉన్నప్పటికీ రాత్రి సమయంలో న లుపు రంగు గల టార్పలిన్ కవర్లను మొక్కజొన్నపై కప్పి పెడుతున్నారు.రాత్రి స మయం కావడంతో కొంతమంది వాహనచోదకులు బ్లాక్ కవర్ కనిపించకపోవడంతో మొక్కజొన్న కుప్పలు కు తగిలి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటువంటి ఘటనలు మండల పరిధిలో ఇప్పటికే చోటుచేసుకుని ఆసుపత్రి పాలు అయ్యంద్రు. ఆరబెట్టెందుకు సర్వీస్ రేట్లను ఉపయోగించుకుంటున్న కొం తమంది రైతులు వారు వాహన చోదకులకు ఎంత మేరకు ఇబ్బందులు పెడుతున్నారో వారికి తెలియకుండానే ప్రమాదాలకు కారణమవుతున్నారు. వేగంగా వాహనాలు... అ సలే ఎన్ హెచ్ 167 రాత్రి సమయంలో వా హనాలు కొంత వేగం గానే ఉంటాయి.ఈ తరుణంలో కొంత మేరకు పక్కకు జరిగిన ప లు ప్రాంతాలలో పక్కనే ఉన్న మొక్కజొన్న కుప్పలకు తలి తీవ్ర ప్రమాదాలు చోటు చే సుకుంటున్నాయి. వాహన చోదకులు మొరపెట్టుకుంటున్నప్పటికీ ఎవరికి చెప్పాలి ఎవ రు తీస్తారులే అనుకుంటూ లోలోపలనే మ దిన పడుతుంద్రు. మహబూబ్ నగర్ నుంచి తాండూర్, కోస్గి, చించోలి ముంబై తో పాటు పలు ప్రాంతాలకు ఈ రోడ్డు మీదుగా వాహనాలు వెళుతుంటాయి. ఎలాగైనా రైతులకు రోడ్లపై మొక్కజొన్నలు ఉంచకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి అవసరమైన చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు చెబుతున్న మాట. ఎట్టి పరిస్థితుల్లో వాహన చోదకులకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లపై మొక్కజొన్న నే కాదు మరి ఇతర పంటలను కూడా ఆరబెట్టకూడదు. ఈ విషయం ప్రతి ఒక్కరికి తె లుసు. నిబంధనలు పాటించకుండా వా హన చోదకులకు ఇబ్బందుల గురిచేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# మాటల మంటలు

కరీంనగర్, అక్టోబరు 18, కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం సాగుతోంది. రసమయి బూతు పురాణంతో కూడిన అసహ్య ఆడియో లీక్ గురువారం కలకలం రేపగా తాజాగా శుక్రవారం ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడిన ఆడియో ఒకటి రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.'మీడియా ప్రతినిధులు అంటే గౌరవంగా ఉండాలి.. మీరు వాడు ఏ ది చెబితే అది రాస్తారా? మీరేమైనా పోస్ట్మన్ ఉద్యోగం చేస్తున్నారా? అంటూ ఆడియోలో ఎమ్మెల్యే ఘాటుగా ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వాయిస్తో ఉన్న ఈ రెండు ఆడియోలు సోషల్ మీడియా వేదికగా కలకలం రేపుతున్నాయి.రసమయి ఏకంగా కవ్వంపల్లిపైనే కాకుం డా కుటుంబ సభ్యులపై కూడా అసభ్యపదజాలంతో విరుచుకుపడటం కాంగ్రెస్ వర్గీ యుల ఆగ్రహానికి కారణమైంది. ఈ క్రమంలోనే మానకొండూర్ నియోజకవర్గం తి మ్మాపూర్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కవ్వంపల్లి అనుచరులు కరీంనగర్ సీపీ తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంతోపాటు మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండ ల కేంద్రాల్లో రసమయి బాలకిషన్కు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించి ఆయన దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అలాగే బెజ్జంకి మండలం గుండారంలోగల రసమయి బాలకిషన్ ఫాంహౌజ్ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రెండు గంట లపాటు ఇక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

## కృష్ణ గిరి మండలం చిట్యాల గ్రామంలో ఉద్రిక్తత

కర్నూలు కృష్ణ గిరి మండలం చిట్యాల గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వాహనాన్ని టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి వెళ్తుండగా వాహనంపై దాడికి పాల్పడ్డారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మరది వైఎస్సార్ సిపి ఎమ్ పిపి వెంకట రామిరెడ్డి వాహనాన్ని ధ్వంసం చేసారు. వైఎస్సార్ సిపి నాయకులూ ఎవ్వరు గ్రామంలోకి రాకూడదు అంటూ రాళ్లతో ,కర్రలతో దాడికి పాల్పడకడానే. మహిళా నాయకురాలు అని చూడకుండా దాడికి పాల్పడ్డారని వైకాపా నేతలు ఆరోపించారు.

# జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

హైదరాబాద్, అక్టోబరు 18, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంకా మూడేళ్లు సమయం ఉండటంతో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజల వద్దకు వెళు తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు రెండు పార్టీలకు ఎక్కువ అవసరంగా కనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ లకు ఈ గెలుపు అవసరం అని ఆ మేరకు నాయకులు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.... బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. అందుకే మరణించిన మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు లభించకపోతే తాము ప్రభుత్వం చేసే ఆరోపణలకు విలువ ఉండదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నే కోరుకుంటున్నారన్న సంకేతాలు వెళతాయని భావించి అది కొంత వేగంగానే ప్రచారాన్ని నిర్వహిస్తుంది. బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతున్నారు. మాజీ మంత్రులందరూ రంగంలోకి దిగారు. ఇప్పటికే బస్తీల్లో సభలు పెడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బుల్ డోజర్ వస్తుందంటూ కేటీఆర్ హెచ్చరిస్తున్నారు... మరొకవైపు కాంగ్రెస్ పార్టీకి కూడా ఇది సవాల్ గా మారింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు మంత్రులకు అప్పగించారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటిస్తున్నారు. నవీన్ యాదవ్ కుటుంబానికి బస్తీల్లో ఉండే పట్టుతో గెలుపు ఖాయమని భావిస్తున్నప్పటికీ సెంటిమెంట్ భయం కాంగ్రెస్ ను వెంటాడుతుంది. మంత్రులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎన్నికల వేళ రెండు మూడు సభల్లో పాల్గొనే అవకాశముందని అంటున్నారు. కాంగ్రెస్ కు ఈ ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకం. ఎందుకంటే ప్రజల్లో ఏ మాత్రం ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పుకోవడానికి ఈ ఎన్నికల్లో గెలుపు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను సీరియస్ గా తీసుకుంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ప్రచారంలో పాల్గొంటున్నారు. కిషన్ రెడ్డి ఎలాగైనా తన సన్నిహితుడైన దీపక్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కిషన్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రులు మరికొందరు కూడా రానున్న కాలంలో ప్రచారానికి వచ్చే అవకాశముందని అంటున్నారు. ఈ ఉప ఎన్నికల్లో గెలిచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, తమను గెలిపిస్తే ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెపుతున్నారు. మరి మూడు పార్టీల్లో చివరకు గెలుపు ఎవరిదన్నది వచ్చే నెల 14వ తేదీన తేలనుంది

## భారీగా పట్టుబడుతున్న నగదు

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీలను ఎన్నికల అధికారులు ముమ్మరం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి నేటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న కోటి రూపాయలకు పైగా నగదు పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.టోలి చౌకీ వద్ద 10 లక్షల రూపాయల నగదు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకుంది. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో నేడు నామినేషన్ ల స్వీకరణ కార్యక్రమం నాలుగో రోజు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకూ ప్రధాన పార్టీల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ వేశారు.

# ఏడాది నుంచి జీతాల కోసం ఎదురు చూపులు

ఖమ్మం, అక్టోబరు 18, దాదాపు ఏడాది నుంచి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోయినా గెస్ట్ లెక్చరర్లు అవేమి పట్టించుకోకుండా పాఠాలు చెబుతున్నారు. నేడు కాకపోతే, రేపైనా జీతం అందిస్తుందన్న ఉద్దేశంతో తమ బాధ్యతలను విస్మరించలేదు. తమను గెస్ట్ లెక్చరర్లుగా గుర్తించింది కాబట్టి జీతాలు విడుదల చేసే సమయంలో అన్యాయం చేయదని భావించారు. ఇప్పుడు అదే వారి కొంపముంచింది.జిల్లాలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల జాబితాలో కొంతమంది పేర్లు లేకపోవడంతో అవాక్కవటం వారి వంతయింది. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందా? లేక ప్రభుత్వం కొంతమంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతినిచ్చిందా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత జిల్లా అధికారులు మాత్రం జీతాలు రాని గెస్ట్ లెక్చరర్లకు అన్యాయం జరగనివ్వబోమని, అందరికీ న్యాయం చేస్తామని చెబుతోంది. జిల్లావ్యాప్తంగా ఆయా జూనియర్ కళాశాలలో దాదాపు 34 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. సంబంధిత శాఖ విడుదల చేసిన జీతాల జాబితాలో వీరందరి పేర్లు లేకపోవడం గమనార్హం! ఇలా ఎందుకు జరిగిందనే విషయం పై భిన్న రకమైన వాదనలు వినిపిస్తున్నాయి. జాబితా రూపొందించే క్రమంలో సీనియర్ గెస్ట్ లెక్చరర్లను తొలి జాబితాలో, జూనియర్ గెస్ట్ లెక్చరర్లను మలి జాబితాలో చేర్చిందని తెలుస్తోంది. అందుకే మొదట విడుదలైన జీతం జాబితాలో అందరి పేర్లు లేవని సంబంధిత అధికారులు చెబుతున్నట్లు సమాచారం.అధికారులు చెబుతున్న ప్రకారం జీతాలు అందుకున్న జాబితాలో సీనియర్ల పేర్లు ఉండాలి. కానీ జాబితా చూస్తే ఏడెనిమిది ఏళ్ల నుంచి బోధన చేస్తున్న వారి పేర్లు సైతం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక కొత్తగా మొదలైన జూనియర్ కళాశాలలో బోధనకు నియమితులైన గెస్ట్ లెక్చరర్ల పేర్లను కూడా మలి జాబితాలో చేర్చామని, అందుకే ప్రస్తుత జాబితాలో వీరి పేర్లు లేవని చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన చూసుకున్నా, కొత్తగా ఏర్పడిన కళాశాలలో సైతం ఒకరి పేరు ఉండి మరొకరి పేరు లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. మొత్తానికి అధికారుల నిర్లక్ష్యం వల్ల గెస్ట్ లెక్చరర్లు జీతాలు అందుకోకుండా నానా ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది వరకు 1654 మంది గెస్ట్ లెక్చరర్లు పని చేసేవారు. ఆ తర్వాత ప్రభుత్వం 1256 జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసింది. భర్తీ చేయగా మిగిలిన పోస్టులకు మాత్రమే గెస్ట్ లెక్చరర్లకు అనుమతిస్తామని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 398 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే ఈ ఏడాది మళ్లీ రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం దక్కించుకున్నారు. అయితే ప్రభుత్వం భర్తీ చేసిన పోస్టుల్లో కొన్ని సెకండ్ వేకెన్సీ, క్లియర్ వేకెన్సీల్లో సర్దుబాటు అవటంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 185 పోస్టులు పోస్టులకు ఖాళీ ఏర్పడింది. ఇక దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన కొత్త కళాశాలకు కూడా లెక్చరర్ల అవసరం ఏర్పడింది. దీంతో ఆయా కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల ద్వారానే బోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా బోధన చేయాలంటే మరో వెయ్యి గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అవకాశం ఇవ్వాలని సంబంధిత శాఖ కమిషనర్ ప్రభుత్వానికి తెలియజేశారు.అందుకు అంగీకరించని ప్రభుత్వం 398 మంది తోడు మరో 494 మంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతిని ఇచ్చింది. ఇందుకు ఇంటర్మీడియట్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు అంగీకారం తెలిపారు. జిల్లాలో ఉన్న గెస్ట్ లెక్చరర్లను 398 మందికి సంబంధించిన జాబితాలో, అలాగే 494 మందికి సంబంధించిన జాబితాలో చేరుస్తూ తమకు పంపించాలని సంబంధిత శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా జిల్లా అధికారులు జాబితా పంపించారు.

అంతకుముందు జిల్లాలో పనిచేసిన 70 మందికి గాను 34 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే అవకాశం దక్కించుకున్నారు. వీరే పాత, కొత్త కళాశాలల్లో సర్దుబాటు అయ్యారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో జాబితాను పంపే క్రమంలో సంబంధిత శాఖ జిల్లా అధికారులు ఎవరిని ఏ జాబితాలో చేర్చిందో తేలటం లేదు. దీనివల్ల పాత కళాశాలలో పనిచేసే వారు, కొత్త కళాశాలలో పనిచేసే వారు, జూనియర్లు, సీనియర్లు అనే తేడా లేకుండా జీతాలు అందుకునే వారి జాబితా గందరగోళంగా తయారయింది. దీంతో కొంతమంది జీతాలు అందుకోకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ జిల్లా అధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం సాధారణంగా రెండు మూడు నెలలకు ఓసారి జీతాలను అందిస్తుంది. అలాగే గెస్ట్ లెక్చరర్లకు కూడా అందిస్తూ ఉండి ఉంటే, ప్రస్తుతం విడుదల చేసిన జీతం జాబితాలో తమ పేరు లేకపోయినా వీరంతా పెద్దగా అసహనానికి గురి అయ్యేవారు కాదు. గెస్ట్ లెక్చరర్లు దాదాపు పది నెలలుగా జీతాలు అందుకోవటం లేదు. వీరంతా జీతం ఎపుడు వస్తుందా? తమ ఇబ్బందులు, అప్పులు ఎపుడు తీరుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు.ఇలాంటి సమయంలో అసలు జాబితాలో తమ పేరే లేదని తెలిసి తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. కొంతమందికి ఇచ్చి తమకు ఎందుకు ఇవ్వటం లేదని, అసలు జాబితాను తప్పులతడకగా ఎందుకు రూపొందించారని? ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం అవకాశం కోల్పోయిన లెక్చరర్ల కోసం మరో జాబితాను తయారు చేస్తామని, తమ శాఖ కమిషనర్ కు వెంటనే పంపిస్తామని సంబంధిత జిల్లా అధికారులు చెబుతున్నారు.గతంలో పంపించిన జాబితాలోని వారికే ఇంకా జీతాలు అందలేదని, ఇక ఇప్పుడు తమ పేర్లను జత చేసి, జాబితాను రాష్ట్రస్థాయి అధికారులకు పంపిస్తే వారి నుంచి ఆమోదం లభించేది ఎన్నడో, తమకు జీతాలు అందేది ఎపుడోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గెస్ట్ లెక్చరర్ల జీవితానికి ఉద్యోగ భద్రత ఉండదని, దీనికి తోడు అధికారులు, ప్రభుత్వ తీరు వల్ల తాము జీతానికి కూడా నోచుకుని పరిస్థితి ఏర్పడిందని వీరంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకొని తమ పేర్లను జాబితాలో చేర్చాలని, తమకు జీతాలు సక్రమంగా అందించాలని పేర్లు గల్లంతయిన గెస్ట్ లెక్చరర్లు కోరుతున్నారుహిస్టరీ లెక్చరర్ గా నాకు దాదాపు 9 ఏళ్ల అనుభవం ఉంది. ప్రస్తుతం కూసుమంచి జూనియర్ కళాశాలలో బోధన చేస్తున్నాను. నేను పనిచేసిన ప్రతిచోట పూర్తి నిబద్ధతను చూపిస్తూ 100% ఫలితాలను రాబడుతున్నాను. జీతం లేని వేసవి రెండు నెలలు కూడా కళాశాల తరఫున ప్రచారం చేస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు దోహద పడుతున్నాను. ఇక తొమ్మిది నెలల నుంచి జీతం కూడా అందుకోవటం లేదు. ప్రస్తుతం జీతం అందుకునే జాబితాలో నా పేరు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం మాలాంటి వారికి న్యాయం జరిగేలా చూసి వెంటనే జీతాలు అందించాలి. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే ముందు సంబంధిత అధికారుల ఆమోదంతోనే బోధన చేసేందుకు రెన్యువల్ చేయించుకున్నాను. ఇప్పుడు జాబితాలో మా పేరు లేదంటే తప్పు ఎక్కడ జరిగిందోననే అనుమానాల వ్యక్తం అవుతు న్నాయి. ఖాళీగా ఉండి నిరుద్యోగులుగా అనిపించుకోవడం కంటే, ఇలా ఉద్యోగం చేసుకుంటూ మా కాళ్ళ మీద మేము నిలబడుతున్నామని భావనలో ఉన్నాం. సంబంధిత శాఖ విడుదల చేసిన జాబితాలో మా పేరు లేకుండా ఉండటం చూస్తే మేము ఉద్యోగులమో, నిరుద్యోగులమో అర్థంకాని పరిస్థితి. మా లాంటివారికి అన్యాయం చేయడం ప్రభుత్వానికి తగదు. జరిగిన పొరపాటున సరిచేసి మాకు వెంటనే జీతాలు అందేలా చూడాలి.

## బీజెపికి ఒక మతాన్ని అంతకట్టడం కరెక్ట్ కాదు

## పి.వి.ఎన్.మాధవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

తిరుపతి బీజెపికి ఒక మతాన్ని అంతకట్టడం కరెక్ట్ కాదు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బిజెపి నినాదమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ అన్నారు. లోకాకళ్యాణార్థనీ..అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తాం. వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతాం. క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉంది. నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బిజెపి ఉద్దేశం. సంజీవిని, స్వరం కార్యక్రమాన్ని బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం, ధన్వంతరి ఆయుర్వేదనీ రెండూ తెలుసనిఅన్నారు.

# రైతు రాఘవేంద్ర ఆత్మహత్యపై వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకుల సంతాపం

ఎమ్మిగనూరు అక్టోబర్ 18 పట్టణంలోని 29వ వార్డుకు చెందిన రైతు రాఘవేంద్ర (42) ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన చోటు చేసుకుంది. ఈ హృదయ విదారక ఘటనపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుకగారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి ఆదేశాల మేరకు 29వ వార్డు ఇంచార్జ్ బోయ పామయ్యగారు, పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి, 29వ వార్డు నాయకులు నరసింహులు, మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ బుట్టా రేణుక మేడం గారి పిఎ సందీప్ ,నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్ , పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి, కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కోరిశెట్టి విశ్వనాథ్ గమ, పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు , 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డిగారు, 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లిగారు, మాజీ కౌన్సిలర్ మధుబాబు గారు రైతు రాఘవేంద్ర నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా 5వ వార్డు నాయకులు ఇబ్రహీం సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్ , సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్ సోషల్ మీడియా సభ్యులు జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వ్యవస్థలో యువత భాగస్వామ్యం కావాలి

ఆళ్లగడ్డ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా. ఆళ్లగడ్డ రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్ శనివారం రోజున జనసేన కార్యాలయంలో మాట్లాడుతూ. రాజకీయ వ్యవస్థలో యువత భాగస్వామ్యం పెంచేందుకు సేనతో సేనాని అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత.పవన్ కళ్యాణ్ చేపట్టడం జరిగిందని. దీనికి సంబంధించిన క్యూఆర్ కోడ్ ను సోషల్ మీడియా ద్వారా తెలిపారని రాజకీయ వ్యవస్థలో నవతరం, యువతను భాగస్వామ్యం చేసేందుకు, సమాజంలో మార్పు కోరుకునే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలను సొంత ఊరికి అందించే అవకాశం కల్పించేందుకు అధినేత సేనతో సేనాని - మన నేల కోసం కలిసి నడుద్దాం అంటూ జనసేన పార్టీ వినూత్న కార్యక్రమం నిర్వహిస్తోందని ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతీ, యువకులు వారికి నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశం ఉంటుందని కావున జనసేన కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉండాలని మాబు హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, సజ్జల నాగేంద్ర, డాల్ రత్నమయ్య, దూదేకుల బాబు, హుస్సేన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ బంద్ లో పాల్గోన్న మంత్రి కొండా సురేఖచ ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్.. తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన బిసి బంద్ పిలుపులో భాగంగా సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టాప్ వద్ద మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ లో తీర్మానం చేసి అసెంబ్లీలో ఆమోదించిందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు పై గవర్నర్ సంతకం చేయకపోవడం మూలంగానే బీసీల రిజర్వేషన్ అంశం మరుగున పడిందని అన్నారు. గవర్నర్ నిర్ణయం తీసుకుని ఉంటే ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు 42% బీసీ రిజర్వేషన్లతో జరిగేవని అన్నారు. భాజపా కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ బీసీల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడి ఆమోదం పొందకుండా చేసింది భాజపా అని దుయ్యబట్టారు. కోర్టులలో కేసులు వేసి బీసీ లకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.అనంతరం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో దుకాణాలను కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బంద్ చేయించారు.బీసీ బంద్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## మద్యం షాపులలో అధికారులు తనిఖీలు

తాడేపల్లిగూడెంలో మద్యం షాపులపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు జరిపారు. అధికారులు మాట్లాడుతూ నకిలీ మద్యంపై అమ్మే మద్యం కల్తీ లేదని నిరూపించడానికి విస్తృతంగా తనిఖీలు చేస్తుమన్నారను.ఈ తనిఖీల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్చ ఏలూరు డ డి.పి.ఈ.ఓ భీమవరం నాగ ప్రభు కుమార్, ఎక్సైజ్ సిఐ స్వరాజ్యలక్ష్మి, ఎస్సై మురళి తదితరులు పాల్గోన్నారు.
అసిస్టెంట్ కమిషనర్ నాగ ప్రభు కుమార్ మాట్లాడుతూ మద్యం షాపుల్లో నకిలీ మద్యం అరికట్టడానికి తనిఖీలు చేస్తున్నాం. మద్యం కొనుగోలుదారులు ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. మద్యం వ్యాపారులు తప్పనిసరిగా ప్రతి బాటిల్ స్కాన్ చేసి విక్రయించాలి. ఎక్సైజ్ సురక్ష యాప్ తో నకిలీ మద్యాన్ని పూర్తిగా అరికట్టవచ్చని అన్నారు.






# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలి

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కరపత్రాలను విడుదల చేసిన వైసిపి నాయకులు.

## కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి ప్రజలు మద్దతు పలకాలి.

తుగ్గలి: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని మండల వైఎస్సార్సీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున తుగ్గలి నందు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపి నిర్వహిస్తున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం యొక్క కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన ప్రజల ఆరోగ్యం కు భద్రత లేకుండా పోతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు మరియు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పెద్ద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, ఫీజుల భరించలేక పేద ప్రజలకు భారమవుతుందని, నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో లేకుండా పోతుందని,ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని, లక్షల కోట్లు విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటుపరం అవుతాయని, ప్రైవేటు ఆసుపత్రులు ప్రజలు దోచుకోవడం మొదలు పెడతారని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నడపడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయని వారు తెలియజేశారు.ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కాలేజీలు ఉంటే ప్రజలకు మెరుగైన ఉచిత విద్య,వైద్యం అందుతుందని, ప్రజా ఆరోగ్య వ్యవస్థ బలోపేతం అవుతుందని వారు తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణను వెనుక తీసుకొని మెడికల్ కాలేజ్లను ప్రభుత్వమే నడపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమంతో ప్రజల ద్వారా ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్,ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురం హనుమంతు,వైసీపీ మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి,టిఎండి హుస్సేన్, రాతన మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున,ఎంపీటీసీ ఎర్ర నాగప్ప, మాజీ జడ్పిటిసి నారాయణ నాయక్, నునుసరాల సర్పంచ్ గోపాల్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ చాంద్బాషా,మారెళ్ళ సుధాకర్ రెడ్డి,లింగన్న,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ ముక్కల గిడ్డయ్య,బూత్ కమిటీ మెంబర్ రామలింగాయపల్లి హనుమంత్ రెడ్డి,చెన్నంపల్లి సుంకన్న తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తికొండ మాజీ మహిళా ఎమ్మెల్యే పై దాడి చేయడం సిగ్గుచేటు

## దాడిని తీవ్రంగా ఖండించిన మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వానికి సవాలు విసిరిన మండల వైసీపీ నాయకులు.

తుగ్గలి: పత్తికొండ మాజీ మహిళ ఎమ్మెల్యే, ప్రస్తుత పత్తికొండ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి కంగాటి శ్రీదేవి వాహనాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి చేయడం చాలా సిగ్గుచేటని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్,ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురంహనుమంతు, వైసీపీ మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి లు తీవ్రంగా ఖండించారు.శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాసం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి శ్రేణులు ముమ్మరంగా ప్రారంభించారు.ఈ కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రస్తుత పత్తికొండ వైసీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి క్రిష్ణగిరి మండలం లోని అలంకొండ,కోవెలకొండ, చిట్యాల గ్రామాల యందు పోలీసుల అనుమతితో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు.శుక్రవారం రోజున చిట్యాల గ్రామం నందు సాయంత్రం టిడిపి నాయకుడైన నక్క నాగరాజు వారి అనుచరులు మాజీ ఎమ్మెల్యే,ఎంపీపీ వెంకట్రామిరెడ్డి వాహనాలపై రాళ్లతో దాడి చేసి కారు అద్దాలను ధ్వంసం చేయడం సరికాదని వారు తీవ్రంగా ఖండించారు.గత వైసిపి ప్రభుత్వం లో వైఎస్సార్సీపీ శ్రేణులు టిడిపి వారిపై ఎటువంటి దాడులను చేయలేదని వారు తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి గ్రామంలో బాదుడే బాదుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు వైయస్సార్సీపి శ్రేణులు ఎటువంటి దాడులకు పాల్పడలేదని వారు తెలియజేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను పక్కాగా నెరవేర్చాలని వారు తెలియజేశారు. 50 సంవత్సరాలు పైబడిన బీసీలకు పింఛను, నిరుద్యోగులకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి,18?60 సంవత్సరాల మహిళలకు నెలకు 1500 రూపాయలు వంటి పథకాలను వెంటనే అమలు చేయాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్సిపి శ్రేణులపై ఇటువంటి దాడులను పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎండి హుస్సేన్,రాతన మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున,ఎంపీటీసీ ఎర్ర నాగప్ప,మాజీ జడ్పిటిసి నారాయణ నాయక్,నునుసరాల సర్పంచ్ గోపాల్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ చాంద్బాషా, మారెళ్ళ సుధాకర్ రెడ్డి,లింగన్న,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ ముక్కల గిడ్డయ్య,బూత్ కమిటీ మెంబర్ రామలింగాయపల్లి హనుమంత్ రెడ్డి,చెన్నంపల్లి సుంకన్న తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

## ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి



అమరావతి, అక్టోబర్ 18 : కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చిన కాంగ్రెస్ తలసాని

హైదరాబాద్ బిసి లకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు వెనుకబడిన వర్గాలు సిద్ధంగా ఉన్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. శనివారం బిసి బంద్ లో భాగంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నిర్వహించిన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రతిపక్షంగా తాము బంద్ లో పాల్గొంటున్నామని, ఇచ్చిన హామీ అమలు చేయాల్సిన కాంగ్రెస్ పార్టీ, చట్టబద్దత కల్పించాల్సిన బి జె పి పార్టీ ల నాయకులు సిగ్గు లేకుండా రోడ్ల పైకి వచ్చారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ లో బిల్లుకు తాము సంపూర్ణ మద్దతు తెలిపామని, దానిని గవర్నర్ కు పంపారని, గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగా నే ఆర్డినెన్స్, ఆ తర్వాత ఊ లను తీసుకొచ్చిందని విమర్శించారు. బిసి లను మోసం చేయడానికి అనేక డ్రామాలు ఆడుతున్నారని, మా ఆత్మ గౌరవం కోసం మేము పోరాడుతున్నామని స్పష్టం చేశారు. తమ ఉద్యమం రానున్న రోజుల్లో మరింత ఉధృతం అవుతుందని స్పష్టం చేశారు. 22 నెలల కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ జంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాలో మీ అగ్రనాయకత్వం ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ లో బిల్లు పెట్టి 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్దత లభిస్తుందని తెలియదా? అని ప్రశ్నించారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఇది ఆరంభం మాత్రమేనని, భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్తామని వివరించారు.

# వాయు, శబ్ధ కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి జిల్లా కలెక్టర్



మచిలీపట్నం: అక్టోబరు 18, అవసరం మేరకే వాహనాలు ఉపయోగించి, వాయు, శబ్ధ కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాయు, శబ్ధ కాలుష్య రహిత సమాజం నిర్మాణంపై శనివారం ఉదయం ఆయన మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ నుండి కోనేరు సెంటర్ మీదుగా మూడు సంభాల సెంటర్ వరకు అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన సైకిల్ తొక్కుతూ నగర పౌరులకు అవగాహన కల్పించారు. నగరంలో మూడు స్థంబాల సెంటర్ వద్దకు చేరుకుని అందరి చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ప్రతి ఒక్కరీ దగ్గర సొంత వాహనాలు ఉండేవి కావని, దగ్గరి ప్రాంతాలకు సైకిల్ లేదా కాలినడకన వెళ్లేవారని, దీనివల్ల మంచి ఆరోగ్యం పొందడంతో పాటు వాయు, శబ్ధ కాలుష్యం లేకపోవడం వల్ల ప్రకృతికి ఎంతో మేలు జరిగిందని నాటి పరిస్థితులను ఆయన వివరించారు. ప్రస్తుత రోజుల్లో వాహనాల వినియోగం రోజురోజుకు పెరిగి, వాయు, శబ్ద కాలుష్యం పెరిగిపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. దానికి తోడు ఏసీలు, రిఫ్రిజిరేటర్ల వినియోగం పెరగడంతో అధిక విద్యుత్ వినియోగం పెరగడం వెరసి ఏసీలు, ఫ్రిజ్ ల నుంచి ఓజోన్ పొర క్షీణత, గ్లోబల్ వార్మింగ్‌కు కారణమయ్యే గ్రీన్‌హౌస్ వాయువుల విడుదల వల్ల పర్యావరణ హాని కలుగుతుందని వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ పెట్రోల్, డీజిల్ వంటి చమురు ఆధారిత వాహనాల వినియోగాన్ని తగ్గించి విద్యుత్ వాహనాల వైపు ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.అన్న క్యాంటీన్లో అల్పాహారం తీసుకున్న జిల్లా కలెక్టర్..స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో శనివారం ఉదయం సైకిల్ ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను సందర్శించి స్వయంగా అల్పాహారం తీసుకున్నారు. క్యాంటీన్లో అల్పాహార నాణ్యతను పరిశీలించేందుకు ఆయన టోకెన్ తీసుకుని ప్రజలతో కలిసి తిన్నారు.కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, హౌసింగ్ ఇంచార్జ్ పిడి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు తదితర జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతాంధ్ర పండితులు జన్నాభట్ల ఇక లేరు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



గుంటూరు, అక్టోబర్ 18: సంస్కృతాంధ్ర పండితులు, రంగస్థల నటులు జన్నాభట్ల లక్ష్మీనారాయణ (65) శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై అకాల మరణం చెందారు. ఈయనకు సతీమణి, ముగ్గురు కుమారులు వున్నారు. ఒక వియ్యంకుడు శ్రీనివాస్ నకరికల్లులో 30 ఏళ్లకు పైగా జర్నలిజంలో కొనసాగుతున్నారు.కాగా, జన్నాభట్ల ద్విచక్ర వాహనంపై వినుకొండ నుంచి వస్తుండగా, నరసరావుపేట సమీపంలో సాయంత్రం 5 గంటలకు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స కోసం పలు ఆసుపత్రులకు తీసుకెళ్లినా, ఫలితం లేకపోయింది. రాత్రి 9 గంటల సమయంలో ఆయన కనుమూశారు. స్వస్థలం నూజెండ్లలో శనివారం అంత్యక్రియలు జరిగాయి.ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో తామిద్దరం కలిసి భాషాప్రవీణ ఐదేళ్ల కోర్సు పూర్తిచేశామని చెబుతూ, ఆ కళాశాల విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ఆయన అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తపరిచారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.నరసరావుపేటలోని వివిధ విద్యాసంస్థల్లో మూడు దశాబ్దాలకు పైగా సంస్కృతాంధ్ర పండితులుగా పనిచేసిన జన్నాభట్ల, పౌరోహిత్యంలో క్షణం తీరికలేకుండా కాలం గడుపుతున్నారు. కొంతకాలం ఆయన నాగార్జున విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యునిగానూ పని చేశారు. రంగస్థల నటునిగా వివిధ పాత్రలకు జీవం పోయటం ద్వారా గొప్ప నటునిగా పేరొందారు. పట్టణ కళాకారుల సంఘంలో వివిధ పదవుల్లో అనేకానేక మంది పేద కళాకారులకు ఆయన పింఛన్లు మంజూరు చేయించారంటూ నిమ్మరాజు నివాళులర్పించారు.

## బీసీ జేఏసి నేటి బంద్ రిజర్వేషన్ల సాధనకు పునాది. టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్.



జగిత్యాల :బీసీ జేఏసీ నేటి బంద్ రిజర్వేషన్ల సాధనకు పునాది అని టీ బీసీ జే ఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బంద్ సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణం లో బీసీ సంఘాల నాయకులు స్థానిక సంస్థ ల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ వివిధ ఆందోళన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణ ములో బైక్ ర్యాలీ, ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీ బీసీ జెఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూఅన్ని రంగాల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు అన్నివర్గాలు చేసిన నేటి బంద్ సెగ ఢిల్లీ ని తాకిందన్నారు. .తెలంగాణ ఉద్యమ తరహా లో బీసీ ఉద్యమం చేయాలన్నారు. బీసీ జేఏ సీ నాయకులు,అన్ని రాజకీయ పార్టీ ల వారు, ఎం. ఆర్. పి. ఎస్, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, తదితర సంఘాల వారు పాల్గొని బంద్ ను విజయవంతం చేసినందుకు ఉద్యమ అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో బీసి జేఏసి నాయకులు మానాల కిషన్, బ్రహ్మండబేరి నరేష్, ఆడువాల లక్ష్మణ్, చెదలు సత్యనారాయణ, చింత గంగాదర్,జీకూరి శ్రీహరి,నరేష్, బండారి విజయ్, సింగం భాస్కర్, పుప్పాల నర్సింగ రావు,పెండెం చిన్న గంగాదర్, గంగము జలజ, కస్తూరి శ్రీమంజరి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ లు రెండూ దోచుకునే పార్టీలు

తిరుపతి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు శనివారం నాడు తిరుపతిలో పర్యటించారు. హథీరాంజీ మఠంలో జరుగుతున్న బర్సీ ఉత్సవంలో పాల్గొన్నారు.రామచంద్రరావు మాట్లాడుతూ తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్ పై జరుగుతున్న బంద్ కు సంపూర్ణ మద్దతునిస్తున్నాం. కాంగ్రెస్ ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి తీరాలి. కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ లు రెండూ దోచుకునే పార్టీలని అన్నారు.

అవినీతి రహిత పార్టీ బిజెపి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మేమే గెలుస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా చాటుతాం.. రానున్న ప్రధాన ఎన్నికల్లోను బిజెపి విజయం ఖాయం. తిరుపతిలోని హథీరాంజీ మఠాన్ని ఆస్తిగా చూడొద్దండి. హిందూ మతానికి, సంస్కృతికి వారసత్వ సంపద హథీరాంజీ మఠం. మతమార్పిడులను నివారించాలంటే హథీరాంజీలాంటి హిందూ సంస్థలను, ఆస్తులను పరిరక్షించాలని అన్నారు. .

# జగిత్యాల డీపిఆర్ఓ గా జెడ్పి డిప్యూటీ సిఈవో బాధ్యతలు స్వీకరించిన నరేష్



జగిత్యాల జిల్లా డిపిఆర్ఓ గా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నరేష్ నియమితులయ్యారు.జగిత్యాలజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల జిల్లా సమాచార, పౌరసంబంధాల కార్యాలయంలో శనివారం పల్లికొండ నరేష్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శివాని, కవిత, కొండయ్య, పర్శరాం గౌడ్ తదితరులు అభినందించారు.డిపిఆర్ఓ గా నరేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇమ్రాన్,కార్యదర్శి రవీందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు జైపాల్,రేణికుంట శ్రీనివాస్,ఆముద లింగారెడ్డి,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు కొంకటి మహేంద్రనాథ్,ఆనంతుల కాంతారవు, చింత రోజా, బోరగాళ్ల లావణ్య,వీర్ల కిషన్ రావు, జవ్వాజి శంకర్,రాగం రమేష్, నక్క సతీష్,రాజలింగం, దూడ చిరంజీవి, తదితరులు అభినందనలు తెలిపారు.

# కొమురెల్లి మండల కేంద్రంలో పి హెచ్ సి ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు గరీమ అగ్రవాల్ శనివారం అకస్మాత్తుగా కొమురవెల్లి మండల కేంద్రంలోని పిహెచ్‌సిని తనిఖీ చేసి హాజరు, ఓపి రిజిస్టర్లు, మందుల ధృవీకరన రిజిస్టర్లను పరిశీలించారు మరియు రోగులతో సంభాషించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రిలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు మరియు మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

## 2025 నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ



చాగలమర్రి కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన చాగలమరి మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ చేసినట్టు పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి అనురాధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవయ్య సుబ్బరాయుడు సుధాకర్ గుప్తా కాత్యాయని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుమౌలాలి ఆంజనేయ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గారు మాట్లాడుతూ కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ నాయకులు నారాయణమూర్తి రవి ప్రకాష్ రెడ్డి మహబూబ్ బాషా సుబ్రహ్మణ్యం సురేష్ బాబు దాదా పీరు షరీఫ్ షాకీర్ రామ కృష్ణ శివరామచంద్రన్ దస్తగిరి శివరామకృష్ణ నర్సిరెడ్డి జైలాబుద్ధిన్ వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాసులు మహేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్‌లోకేంద్ర మంత్రి బండి సంజమయ్ పర్యటన



న్యూఢిల్లీ భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటనపంజాబ్ లో గురుదాస్ జిల్లాలో వరదలకు తీవ్రంగా దెబ్బతిన్న గ్రామాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సందర్శించారు. సరిహద్దు ముంపు బాధితులకు నిరంతరంగా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సైనికుల ధైర్య, సాహసాలు, సేవలను కేంద్ర మంత్రి కొనియాడారు. వారితో కలిసి ఫోటోలు దిగారు. వరద బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రావి నది వరదలతో వేలాది ఎకరాల్లో కిలోమీటర్ల మేర మేటలు వేసిన దృశ్యాలను పరిశీలించారు. 2 ఏళ్లపాటు సాగుకు కూడా పనికిరావని, సర్వం కోల్పోయామని రైతులు మొర పెట్టుక్ఉన్నారు. రాష్ట్ర మంత్రులు, అధికారులెవరూ ఇటువైపు కూడా కన్నెత్తి చూడలేదని వాపోయారు. కేంద్రమే ఆదుకోవాలని అన్నదాతలు కోరారు.



పంజాబ్ ప్రజలకు మోదీ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దు. పంజాబ్ కు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం ప్రకటించినట్లు వెల్లడించారు. ఇవిగాక రూ.1200 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రం వద్దే ఉన్నాయని చెప్పారు. నిరాశ్రయులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినుసులతో కూడిన 'మోదీ కిట్ల'ను అందించారు.

ఇండ్లు కోల్పోయిన వారందరికీ పీఎం ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు

# ఓటింగ్ మెషిన్ గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**అక్టోబర్ 18, 2025 – ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (EVM) గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం పరిశీలించారు. ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ గోదాంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థ, అగ్నిమాపక పరికరాల లభ్యత, విద్యుత్ వ్యవస్థ, యంత్రాల నిల్వ విధానం తదితర అంశాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, %జుఎవీ%లు అత్యంత భద్రతతో సంరక్షించబడాలని, గోదాం పరిసర ప్రాంతంలో అనధికారిక ప్రవేశం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యంత్రాల రికార్డులు సక్రమంగా నిర్వహిస్తూ, అవసరమైనప్పుడు సులభంగా గుర్తించగలిగే విధంగా వర్గీకరణ చేయాలని సూచించారు. అదేవిధంగా గోదాం వద్ద అగ్నిమాపక పరికరాలు సమయానికి పనిచేస్తున్నాయా, భద్రతా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారా అనే విషయాలను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచాపూల, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్ తో పాటు ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పత్తి కొనుగోలు, కౌలు రైతుల నమోదును పగడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అక్టోబర్ 18, 2025 – ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలో పత్తి కొనుగోలు, కౌలు రైతుల నమోదును పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తి కొనుగోళ్లు, కౌలు రైతుల నమోదు, క్రాప్ బుకింగ్, పంట నష్టం అంచనాలపై మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు ప్రతి మండల స్థాయిలో సమన్వయం పెంచాలని సూచించారు. కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేసి, రైతుల సౌకర్యం కోసం అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని ఆదేశించారు. కౌలు రైతుల నమోదులో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని, అర్హులైన ప్రతి రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో తూకం, రవాణా, చెల్లింపు వంటి ప్రక్రియలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మార్కెట్ యార్డ్ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇటీవలి కురిసిన వర్షాల కారణంగా పంట నష్టాలు సంభవించిన ప్రాంతాల్లో అంచనాలు నమోదు చేసి, రైతులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఏడి మార్కెటింగ్ గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ లేకపోవడంతో రిజర్వేషన్లు అమలు కావడంలేదు
## బిసి రిజర్వేషన్లు అమలు కావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోనే చెప్పారు
## బిజెపి ఎంపి ఈటెల రాజేందర్




**హైదరాబాద్ అక్టోబర్ 18ప్రజాబలం ప్రతినిధి:** బిసి రిజర్వేషన్లు అమలు కావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోనే చెప్పారని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ తెలిపారు. అన్నీ తెలిసి కూడా బిసిలను సిఎం రేవంత్ మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. 42% రిజర్వేషన్ల కోసం జూబ్లీ బస్ స్టేషన్ వద్ద ఎంపి ఈటెల రాజేందర్, బిజెపి శ్రేణులతో కలిసి తెలంగాణ బంద్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఈటెల మీడియాతో మాట్లాడారు. బిసిలు 52 శాతం ఉంటే 42 శాతమని కాకి లెక్కలు చెబుతున్నారని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు గుప్పించారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైన చర్చకు సిద్ధంగా ఉన్నామని, బిసిలు యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో ఉన్నారన్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ఆ కుటుంబాలకే అధికారం ఉంటుందని ఈటెల ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా ఒక్క బిసి సిఎం కాలేకపోయారని, బిజెపి నిజాయితీ ఎవరూ శంకించలేదని, స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లోనూ రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. తమిళనాడు రాష్ట్రం ఒక్కటే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బిసి కమిషన్ వేసినా నిజాయితీ లేకపోవడంతో అమలు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిసి పేరుతో కమిషన్లు వేసినా నిజాయితీ లేకపోవడంతో అమలు కావడంలేదన్నారు.



**జూబ్లీ హిల్స్ ప్రజాబలం ప్రతినిధి**

,జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ తో కలిసి రహమత్ నగర్ లో ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

# పీఓ, ఏపీఓ, ఓపిఓలు విధులు,బాధ్యతలపై పూర్తి అవగాహనతో పోలింగ్ విధులకు వెళ్లాలి.

## తటస్థంగా ఉంటూ పారదర్శకంగా ఎన్నిక పోలింగ్ జరిగేలా సక్రమంగా విధులు నిర్వర్తించాలి.
## – పీఓ, ఏపీఓ, ఓపిఓ ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



హైదరాబాద్ 18, అక్టోబర్ 2025ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్, ఓపిఓ లది కీలకపాత్ర అని...తమ విధులు,బాధ్యతలపై పూర్తి అవగాహన పెంచుకుని ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు.

శనివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో బంజార హిల్స్ బంజారా భవన్ లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు , ఓపిఓ లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 2,300 మందికి పైగా అధికారులు ఈ శిక్షణ కార్యక్రమంకు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పీఓ, ఏపీఓ, ఓపిఓ లకు ఎన్నికల పోలింగ్ రోజు వారి విధులు, బాధ్యతలపై జీహెచ్ఎంసీ ఎన్నికల విభాగం అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

పీఓ, ఏపీఓ, ఓపిఓలకు పలు సూచనలు చేశారు.

పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రం లోపల , వెలుపల కార్యకలాపాల నిర్వహణ, ఎన్నికల అధికారులు చేయవలసినవి ,చేయకూడని అంశాలను జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ....

ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ రోజు ముఖ్యమైందని, పోలింగ్ దృష్ట్యా చేయాల్సిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ పీఓ, ఏపీఓ, ఓపిఓ లు తప్పకుండా చదవడమే కాకుండా, అందులోని అన్ని నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

ఎన్నికల విధులను సీరియస్ గా తీసుకోవాలనీ చెప్పారు.

శిక్షణ పొందిన నాటి నుంచి పోలింగ్ ముగిసేంత వరకు తీసుకోవా ల్సిన జాగ్రత్తల పట్ల పీఓ, ఏపీఓ, ఓపిఓ లుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సందేహాలు ఉంటే శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలన్నారు.

పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్‌లిస్టు తయారు చేసుకొని విధులు నిర్వహించాలనీ చెప్పారు.

ముఖ్యంగా ప్రతి పోలింగ్ ఆఫీసర్ తీసుకోవాల్సిన మెటీరియల్,ఈవీఎంల నిర్వహణ,పిఓ,ఏపిఓ డైరీ,వారి విధులు,పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి,పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు,మాక్ పోల్,ఈవీఎం,వివి ఫ్యాట్ లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదివి పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. పోలింగ్ రోజు ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లాలన్నారు.

కార్యక్రమంలో ఈవీఎం అనుసంధానం, మాక్ పోలింగ్ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ లు అధికారులకు అవగాహన కల్పించారు.

సందేశాలను నివృత్తి చేశారు.

శిక్షణ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమాల బాధ్యులు సునంద, మమత తదితరులు పాల్గొన్నారు.

పిఆర్ఓ,జీహెచ్ఎంసిచే జారీ చేయనైనది.

# వరంగల్ లో బిసి ల బంద్ విజయవంతం



**వరంగల్ అక్టోబర్ 18ప్రజాబలం ప్రతినిధి:** బిసి ల కు సంబంధించి 42శాతం రిజర్వేషన్స్ విషయం లో తెలంగాణా హైకోర్ట్ ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా బిసి సంఘాల జేఏసి ఇచ్చిన పిలుపుకు మద్దతుగా తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ బందు పిలుపుకు మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతమైంది. ఈ బంద్ కార్యక్రమం లో బసవరాజ్ సారయ్య ఎమ్మెల్సీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్, గుండె నరేందర్ , గోరింటల్ రాజు, బసవరాజ్ శ్రీమాన్, కరేట ప్రభాకర్, ఎల్ శీను, కే సదానందం, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ బందు కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేసినట్లు ఎమ్మెల్సీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు యూసఫ్ గూడలో ఎన్నికల ప్రచారం



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం సాయంత్రం యూసఫ్ గూడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర కార్పోరేటర్ రాజ్ కుమార్ పటేల్,పార్టీ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్,వాసాల వెంకటేష్,పవన్ రెడ్డి తదితరులతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మకు ఘన విజయం చేకూర్చాల్సిందిగా కోరారు.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర పోలింగ్ స్టేషన్స్ బాధ్యులతో సమావేశమై ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో జరిగిన అభివృద్ధి, విజయవంతంగా అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రచురించిన కరపత్రాలు,బాకీ కార్డులను ఓటర్లకు అందజేసి వారితో మమేకం కావలసిందిగా పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు

# టపాసుల గోడౌన్లో భారీ అగ్ని ప్రమాదం

## అదృష్టవశాత్తు ఎవరికి ప్రాణ నష్టం ఏం జరగలేదు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ గ్రామ శివారులో గల కటకం వేణుగోపాలుకు, సంబంధించిన బాణసంచా గోడౌన్ లో ఈరోజు సాయంత్రం ఐదున్నర గంటలకు, భారీ అగ్ని ప్రమాదం జరిగింది, మెల్లగా అంటుకున్న మంటలకు ఒక్కసారిగా భారీ శబ్దాలతో బాణసంచా పేలుతుండడంతో, భారీ శబ్దాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది, గోదాం చుట్టుపక్కల దట్టమైన పొగ అలుముకుంది, రంగంలోకి దిగిన ఫైరు సిబ్బంది, మంటలను ఆర్పుతోంది గోడౌన్లో భారీగా ఆస్తి నష్టం జరిగింది, ప్రతిసారి కూడా దీపావళి పండుగను అందరూ ఘనంగా జరుపుకుంటారు, టపాసులు లేనిదే మామూలుగా దీపావళి పండుగ జరగదు, అయితే గత కొంతకాలంగా ఇక్కడ, శివకాశి నుంచి టపాసులు తెచ్చి, ఇక్కడ స్టోర్ చేస్తు ఉంటారు, సంగారెడ్డి జిల్లా నుంచి కాకుండా,ఇతర ప్రాంతాల నుంచి కూడా, వ్యాపారులు ఇక్కడ నుంచి టపాసులు కొనుగోలు చేసి తీసుకొని వెళుతుంటారు, అయితే స్టోర్ చేసినటువంటి ప్రదేశంలో ఖచ్చితంగా ఫైర్ మెజర్స్ ,పాటించాల్సి ఉంటుంది, అయితే అక్కడ ఫైర్ నిబంధనలు, ఎక్కడ కనిపించడం లేదు,టపాసులు భారీ శబ్దంతో పేలుతుండడంతో అక్కడ పరిసర ప్రాంతాలలో పొగ దట్టంగా ఆల్ముకుంది, దీంతో ప్రజలు కొంచెం ఊపిరి పీల్చుకోవడానికి ఉక్కిరి బిక్కిరి అయినా పరిస్థితి నెలకొంది,



అయితే అక్కడ టపాసులు పేలుతున్నప్పుడు, టపాసులు కొందరు ఎత్తుకెళ్లడానికి ప్రయత్నం చేశారు, కానీ వెంటనే అక్కడికి చేరుకున్న పోలీస్ సిబ్బంది మాత్రం వారిని కంట్రోల్ చేసే ప్రయత్నం చేసిన, కానీ అక్కడ కంట్రోల్ గాని పరిస్థితి, మొత్తంగా అందోల్ శివారులో ఏదైతే గోడౌన్ ఉందో, అక్కడ కనీస నిబంధనలు పాటించడం లేదన్న విమర్శలు అయితే ఉన్నాయి,



మరోవైపు అధికారులు గోడౌన్ కి అసలు పర్మిషన్ ఉందా, గోడౌన్ కనీసం ఫైర్ నిబంధనలు పాటించిందా, అని చూసుకోకుండా, మామూళ్లకు అలవాటు పడి, పర్మిషన్ ఇచ్చారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి, ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పుతున్నప్పుడు, టపాసులు ఒకదానిపై ఒకటి ఎగిరిపడి బారి శబ్దాలతో పేలుతు%శీ%డడంతో కొంత ఇబ్బందికర పరిస్థితి నెలకొంది, అయినప్పటికీ ఫైరు సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది గోడౌన్లో మంటలు చెలరేగినప్పుడు అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రాణం నష్టం ఏమీ జరగలేదు, భారీగా ఆస్తి నష్టం అయితే జరిగింది, కానీ గోడౌన్లో మంటలు చెలరేగడానికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.....

# కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి,ఎన్నికల హామీలో భాగంగా కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చిన్న మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాచన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా నిర్వహించి పాత బస్టాండ్ రోడ్డుపై బైఠాయించి బీసీల రిజర్వేషన్ కోసం మద్దతు తెలిపారు. బీసీ బందును కార్యక్రమంలో బీసీ నాయకులుపాల్గొని మాట్లాడారు.. బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీల రిజర్వేషన్ల కు అడ్డుపడుతున్నాయని, బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే వారికి కడుపు మండు తుందన్నరు. ఇచ్చిన మాట ప్రకారం కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించి శాసనసభ ద్వారా ఆమోదం తెలిపి రాష్ట్రపతి గవర్నర్ వద్దకు బిల్లును పంపించామని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో తీసుకువస్తే నోటి కాడికి వచ్చిన ముద్దను లాగేసారాన్ని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి ఆంధ్రపు సుదర్శన్ ఈరోజు నామినేషన్ వేశారు గణేష్ బుచ్చి రెడ్డి రామవీని లక్ష్మణ్ వంశీధర్ నామినేషన్ లో పాల్గొన్నారు

# కామారెడ్డి లో ఇచ్చిన డిక్లరేషన్కు బాయ్ బాయ్ చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా :** మర్పల్లి , బీసీ బందుకు పిలుపునిచ్చిన కేటీఆర్ గారి ఆదేశాల మేరకు మరియు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ గారి ఆదేశాల మేరకుమర్పల్లి మండలంలో భారీ ఎత్తున ర్యాలీ చేయడం జరిగింది. కామారెడ్డి లో హామీ ఇచ్చిన 42% డిక్లరేషన్ను వెంటనే అమలు పరచాలని బీసీలను గౌరవ పరచడం మంచిది కాదని రాష్ట్రంలో బీసీలందరూ మమేకమై ప్రభుత్వంపై తిరుగుబడే విధంగా చేస్తుందని అది ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరిస్తున్నామని తెలిపారు అదేవిధంగా ఈ బీసీ బంధం లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పి మధుకర్ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి నాయబ్ గౌడ్ యువత అధ్యక్షులు మధుకర్ పట్లూర్ మాజీ సర్పంచ్అశోక్ మాజీ ఎంపీటీసీ రవి , రాము



మాజీ ఎంపీటీసీ వెంకట్ రమేష్ గౌడ్, నరసింహులు గౌడ్, శ్రీనివాస్ మరియు బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మండల స్థాయి బిసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు

# బీసీ రిజర్వేషన్ల పెంపు పేరిట కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న డ్రామాల పై మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం



బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది.

ఈ రెండు పార్టీలు మద్దతు ఇచ్చాక, బీసీ రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు?

పార్లమెంట్ లో బీజేపీకి 240 మంది ఎంపీలు, కాంగ్రెస్ కు 99 ఎంపీల బలం ఉంది. రిజర్వేషన్ల బిల్లు పెంపును అడ్డుకునేది ఎవరు?

రిజర్వేషన్ల పెంపు పై ఢిల్లీలో కొట్లాడాల్సిన రెండు జాతీయ పార్టీలు బీసీలను మభ్యపెడుతూ గల్లీలో డ్రామాలు చేస్తున్నాయి. బీసీలను అవమానిస్తున్నాయి.

ఆరుసార్లు జనాభా లెక్కింపు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు బీసీ గణన చేయలేదు.

బిజెపి అయితే ఏకంగా జన గణనను నాలుగేళ్లుగా వాయిదా వేస్తూ వస్తున్నది.

గడిచిన 35 ఏళ్ళల్లో ఈ దేశాన్ని కాంగ్రెస్ 15 ఏళ్లు, బిజెపి 17 ఏళ్లు పాలిస్తే ఏనాడు ఈ రెండు పార్టీలకు బీసీలు గుర్తుకు రాలేదు.

కానీ ఇప్పుడు రెండు జాతీయ పార్టీలు బీసీలపై కపట ప్రేమ నటిస్తున్నాయి.

కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఉండాలని 2005 లోనే కోరిన దేశంలోనే ఏకైక నేత కేసీఆర్ గారు.

రిజర్వేషన్లు పెంచాలని రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపారు. స్వయంగా ప్రధానిని కలిసి విజ్ఞప్తిచేశారు.

అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చలనం రాలేదు. ఇప్పటికీ రిజర్వేషన్లు పెంచలేదు, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదు.

Jitani Abadi Utna అని నినదించే రాహుల్ గాంధీ పార్లమెంట్లో ప్రైవేట్ మెంబర్ బిల్లు ఎందుకు పెట్టడం లేదు?

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి గానీ, బండి సంజయ్ గాని, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గాని ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదు?

రాజకీయ లబ్ధి పొందేందుకు ఇప్పుడు ఒకరిని మించి ఇంకొకరు నటిస్తున్నారు.

పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపు సాధించాల్సింది పోయి కాలయాపన చేస్తున్నాయి.

ఏ పార్టీ బిల్లు పెట్టినా దానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతు ఉంటుంది. ఎలాంటి పోరాటానికైనా బిఆర్ఎస్ కలిసి వస్తుంది.

ఇప్పటికైనా గల్లీలో డ్రామాలు కట్టిపెట్టి.. ఢిల్లీ వేదికగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పోరాటం మొదలు పెట్టాలని కాంగ్రెస్, బిజెపి లను డిమాండ్ చేస్తున్నాం.

# కోతగూడెం గిరిజన విద్యార్థులకు హైదరాబాద్ కంపెనీల్లో ఉద్యోగాలు ఎఫ్ఎఫ్ఎస్సీ 8వ బ్యాచ్ పట్టభద్రుల వేడుక హైదరాబాద్లో



హైదరాబాద్, అక్టోబర్ 18:ఫర్నిచర్ అండ్ ఫిట్టింగ్స్ స్కిల్ కౌన్సిల్ (FFSC) ఆధ్వర్యంలో మల్టీపర్పస్ అసిస్టెంట్ %-% ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్స్టాలేషన్ (NSQF లెవెల్ 3) కోర్సు 8వ బ్యాచ్ పట్టభద్రుల కార్యక్రమం శనివారం ఎఫ్ఎఫ్ఎస్సీ%-%ఎన్ఎస్టిఐ క్యాంపస్, విద్యానగర్లో జరిగింది. కోతగూడెం, భద్రాచలం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆధ్వర్యంలో గిరిజన గ్రామాలనుంచి ఎంపికైన 10 మంది విద్యార్థులు శిక్షణను పూర్తి చేసి సర్టిఫికెట్లు అందుకున్నారు. వీరందరికీ హైదరాబాద్లోని అభిమన్యా ఇంటీరియర్స్, ట్రూఫిట్ క్యాబినెట్స్, ప్రిజమ్ ఇంటీరియర్స్, బిడబ్ల్యుఏఎస్ గ్రూప్, ప్రమినెన్స్ హోంవర్క్స్ వంటి సంస్థల్లో ఉద్యోగ నియామకాలు లభించాయి. వీరిలో ఎనిమిది మంది అభిమన్యా ఇంటీరియర్స్లో చేరనున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తన జిల్లాలో మరిన్ని గిరిజన యువతను ఎఫ్ఎఫ్ఎస్సీ శిక్షణా కార్యక్రమాలకు పంపించి, భవిష్యత్తులో కోతగూడెంలోనే ఎఫ్ఎఫ్ఎస్సీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.దక్షిణ ప్రాంత వైస్ ప్రెసిడెంట్ ప్రసాంత్ పి. మాట్లాడుతూ, ఎఫ్ఎఫ్ఎస్సీ ద్వారా డిజైన్, ప్రొడక్షన్, ఇన్స్టాలేషన్ విభాగాల్లో 24 కోర్సులు అందిస్తున్నట్లు తెలిపారు. పీఎంకేవీవై వంటి ప్రభుత్వ పథకాలు మరియు కార్పొరేట్ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ శిక్షణ ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాల కోసం ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించండి:76739 76699 / 91548 85239

# శ్రీనగర్ రెజొనెన్స్ లో దీపావళి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో దీపావళి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రకరకాల ఆకారాలలో దీపాలను వెలిగించి కండ్లు మిరుమిట్లు గొలిపే విధంగా రంగు రంగుల కాంతివంతమైన కాకరవత్తులను వెలిగించి ఒక రోజు ముందుగానే దీపావళికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ దీపావళి పండుగను కాలుష్యరహితంగా పర్యావరణ హితంగా జరుపుకోవాలని తారాజువ్వలాగా ఆకాశమే హద్దుగా అభివృద్ధి పథంలో దూసుకు పోవాలంటూ మీ భవిష్యత్తు అంతా దీపావళి వెలుగుల మాదిరి ప్రకాశవంతం కావడానికి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని ప్రత్యేకంగా తెలియచేసారు దీపావళి ప్రత్యేకతను తెలియచేస్తూ చెడుపై మంచి విజయానికి చిహ్నంగా దీపావళిని జరుపుకుంటారని అందరి జీవితాలలో అంధకారం తొలిగి వెలుగులు నిండాలని సుఖసంతోషాలతో ఉండాలని విద్యార్థులను ఆశీర్వదించి అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ



కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీమతి కొండా కృష్ణవేణి పాల్గొని పర్యావరణ హితమైన దీపాల వెలుగులతో దీపావళి జరుపుకోవాలని విద్యార్థులు టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్ మురళీమోహన్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాబలం)** ఖమ్మం బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీసీ జేఏసీ సంఘం శనివారం బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీంచారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా పోలీస్ సిబ్బంది నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు

## సర్వజ్ఞ లో దీపావళి ఉత్సవాలు


## దీప కాంతులతో వెల్లివిరిసిన ప్రాంగణం




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాబలం)** ఖమ్మం పట్టణం వీడీవోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల నందు వెలుగుల పండుగ దీపావళిని పురస్కరించుకొని దీప కాంతుల ఉత్సవంను అట్టహాసంగా నిర్వహించింది ఉత్సవాలలో భాగంగా పాఠశాల ఆవరణ మొత్తం రంగు రంగుల పూలతో శోభాయమానంగా అలంకరించబడింది ప్రతి మూలనా మంచి కాంతులు నిలిపే దీపాలు (ప్రమిదలు) వెలిగించారు తొలుత లక్ష్మీదేవి విగ్రహాన్ని పలు రకాల పుష్పాలతో అలంకరించారు పాఠశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ పూలమాల వేసి దీపావళి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి దీపావళి ప్రాముఖ్యతపై స్ఫూర్తిదాయకమైన సందేశాన్నిచ్చారు. చీకటిపై వెలుగు చెడుపై మంచి సాధించిన విజయాన్ని దీపావళి సూచిస్తుందని ఆయన వివరించారు ఈ పండుగ మన జీవితాల్లో జ్ఞానం ఆనందం అనే కాంతులను నింపాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినం రోజున ముఖ్యంగా లక్ష్మీదేవి మరియు జ్ఞాన దేవత అయిన సరస్వతి దేవిని పూజించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. లక్ష్మీదేవి సంపదను సరస్వతి జ్ఞానాన్ని ఇస్తారని ఈ రెండూ జీవితానికి ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లలు దీపావళి పండుగ ఆనందాన్ని పంచుకోవడానికి తల్లిదండ్రుల పర్యవేక్షణలో మాత్రమే జాగ్రత్తగా బాణసంచా కాల్చాలని సూచించారు. పండుగ ఆనందానికి భంగం కలగకుండా ఉండాలంటే, తప్పనిసరిగా ధ్వని కాలుష్యం మరియు వాయు కాలుష్యం కలిగించే టపాసులను వినియోగించకుండా ఉండాలని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిల్లలకు పిలుపునిచ్చారు పాఠశాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులందరూ ఈ పండుగ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు ఈ ఉత్సవాల ద్వారా విద్యార్థులలో సాంస్కృతిక విలువలు బాధ్యతాయుతమైన పౌరసత్వం పట్ల అవగాహన పెరిగిందని పాఠశాల యాజమాన్యం తెలియజేశారు

# మణికొండ ప్రజానీకమా !

# తెలుసుకోండి బాబు తెలుసుకోండి



Rs. 232 Crores what happened ? Where the Funds Utilised ? Clarify.

Manikonda Municipal limit Residents should know that during the month of Feb 2025 Stamps & Registrations Department transferred an amount of Rs. 232 Crores to be utilised for the Development and Welfare activities of the area under the Manikonda municipality.

After the expiry of Municipal Council term a Special Officer was appointed for Manikonda Municipality with similar powers of Municipal Council to initiate the matters in the interest of society as per the Telangana Municipal Act.

The residents of Manikonda are facing several Citizen centric issues like Roads, Drainage, Rehabilitation of Nalas etc, for which Development activities Officials used to say that due to insufficient funds unable to take up major Upgradation works. Even after sufficient funds of Rs. 232 Crs are available since 8 months the Officials were not at all responding properly.

One more important thing to be noted is that till date neither the Special Officer nor the Municipal Commissioner has informed about the Income and Expenditure accounts of the Municipality including the Budget to the People.

Hence the B.R.S Party Manikonda Demands that the people of Manikonda should know the utilisation of Rs. 232 Cr and to this extent both the Special Officer and Municipal Commissioner should make an announcement immediately for the information of the public.

Jai Telangana, Jai KCR

B.R.S Party - Manikonda

రూ. 232 కోట్లు ఏమైనవి ?

ఎక్కడెక్కడ వాడినారు ? వివరణ ఇవ్వగలరు

మణికొండ పురజనులు గ్రహించ వలసిన విషయం ఏమనగా 2025 ఫిబ్రవరి నెలలో స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ రూ. 232 కోట్ల నిధులను మణికొండ పురపాలక సంఘానికి స్థానిక సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగించమని బదిలీ చేయడం జరిగినది.

2025 జనవరి 26 రోజున మణికొండ పురపాలకసంఘ కౌన్సిల్ కాల పరిమితి ముగిసిన కారణముగా తెలంగాణ మున్సిపల్ చట్ట ప్రకారము కౌన్సిల్ కు ఉన్న అధికారాలు కూడా తప్పకుండా ఉండే విధంగా స్పెషల్ ఆఫీసర్ ను నియమించడం జరిగినది.

మనం గ్రహించ వలసినది ఏమంటే ఇటు స్పెషల్ ఆఫీసర్ అటు మున్సిపల్ కమిషనర్ ఇద్దరూ ఈ నిధుల యొక్క వినియోగం గురించి ఎప్పుడు, ఎక్కడ ప్రస్తావించడం లేదు. ఆఖరికి కౌన్సిల్ కాలపరిమితి ముగిసిన తరువాత మణికొండ పురపాలక సంఘానికి సంబంధించిన ఆదాయ వ్యయాల గురించి కూడా ప్రస్తావించడం లేదు.

మణికొండ పురపాలక సంఘ పరిధిలో పలు రోడ్లు, డ్రైనేజీ, నాలాలు, కమ్యూనిటీ హాల్స్ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట వలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు, నిధుల లేమి ఉన్నప్పుడు నిధులు లేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని చెప్పి గడచిన 8 నెలలుగా నిధులు ఉన్నప్పటికీ సక్రమముగా వినియోగించి ప్రజలకు తెలియజేయక పోవడం అత్యంత విచార కరమైన విషయం.

మణికొండ మున్సిపాలిటీ స్పెషలాఫీసర్, మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి నిధుల వినియోగం గురించి ప్రజలకు వివరముగా తెలియజేయ వలసినదిగా మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది.

జై తెలంగాణ, జై కే.సి.ఆర్, బి.ఆర్.ఎస్ పార్టీ - మణికొండ





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 18 అక్టోబరు 2025**మిత్రులారా మన మున్సిపాలిటీకి 232 కోట్ల రూపాయలు ప్రజా సంక్షేమ కార్యక్రమాల ఖర్చు నిమిత్తము స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ బదిలీ చేయడం జగమెరిగిన సత్యం కాగా అట్టి నిధిని ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు చేసినారో ప్రజలకు తెలియ పరచ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ తెలియ పరుస్తూ ఫంప్లేట్ రూపేణ మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ లేదా కమిషనర్ ను కలవడానికి మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, భాను చందర్, రాజేంద్ర ప్రసాద్, ఆరిఫ్ మహమ్మద్, సుమనళిని, శ్రీధర్, బాబు రావు, తిరుపతి, గోపి, దేవి ప్రియ లందరు కలసి కట్టుగా కార్యాలయనికి రావడం, అధికారులు లేనందు వలన మేనేజర్ శ్రీధర్ తో సహా చిన్నా పెద్ద అధికారు లందరికీ ఫంప్లేట్ ఇవ్వడం జరిగినది.

# లక్షెట్టిపేట పట్టణంలో ప్రశాంతంగా బీసీ బంద్

### బీసీలకు మద్దతుగా బీజేపీ పార్టీ,కాంగ్రెస్ పార్టీ,టిఆర్ఎస్ పార్టీ,వివిధ రకాల కుల సంఘాల నాయకులు

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 18 :** 42 శాతం రిజర్వేషన్లకు మద్దతుగా బీసీ సంఘాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన బంద్ కు మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు మరోసారి పరిశీలించాలని బీజేపీ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,టీఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ రకాల కుల సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిన అవసరం ఉందని దీనికి కాంగ్రెస్ పార్టీ,బిజెపి పార్టీ, టీఆర్ఎస్ నాయకులు, కుల సంఘాల నాయకులు మద్దతు తెలుపుతుందని వారు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...



ఏమైనప్పటికీ కాంగ్రెస్,బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు బీసీల పక్షపాతి అని బీసీల న్యాయమైన రిజర్వేషన్లు అందే వరకు బీసీల పక్షాన నిలబడి పోరాడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మద్దతు తెలిపిన అన్ని పార్టీల నాయకులకు,కుల సంఘాల నాయకులకు,బిసి సంఘం నాయకులు వారి కృతజ్ఞతలు తెలుపుతారు. బీసీ 42 శాతం అమలు కాకుంటే మళ్లీ పెద్ద ఎత్తున తెలంగాణ కోసం ఎలాగైతే ఉద్యమం చేశామో అలాగే అందరం కలిసిపోరాడదమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ముత్తే ముత్తయ్య,బోప్పు కిషన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి ఆరిఫ్,పింగిళి రమేష్,చింత అశోక్,నలిమేల రాజు,బియల తిరుపతి,రవీందర్, ఏంబడి అశోక్,బిసి సంఘం నాయకులు రవి, బిసి అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు, పెండెం రాజు,మాల ?? మహానాడు నాయకులు మాలెం చిన్నయ్య,దాసరి రవి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిప్పకుర్తి నారాయణ, చొప్పదండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# షేక్పేటలో షేకాడిస్తున్న బి.ఆర్.ఎస్ బృందం









**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 18 అక్టోబరు 2025.** షేక్పేట డివిజన్లో బి.ఆర్.ఎస్ ఎన్నికల భేరిభారత రాష్ట్ర సమితి పార్టీ జూబిలీహిల్స్ ఎన్నికల అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోరుతూ అధిష్టానం ఆదేశానుసారం ప్రస్తుత ఎన్నికలను ప్రతిష్టాత్మకముగా గైకొని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ ఆధ్వర్యములో షేక్పేట డివిజన్ బూత్ నంబర్ 29 కి చెందిన అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగినది. ఇందుకుగాను ప్రజల నుండి మంచి స్పందన లభించిందని గెలుపు ఖాయమైనను ప్రజల మద్దతుతో సంపూర్ణ మెజారిటీ సాధించడానికి ప్రతి కార్యకర్త అభ్యర్థిగా మసులుతూ ఇంటింటికి వెళ్లి కాంగ్రెసు ప్రభుత్వం బాకీ పడిన వివరాలు తెలియ పరచాలని, నవంబర్ 11 న జరుగ బోయే ఎన్నికలలో కారు గుర్తుకు వేసి అఖండ మెజారిటీ తీర్పు నివ్వాలని ప్రజలను కోరడమయినది, ఇట్టి కార్యక్రమంలో బూత్ నంబర్ 24, 26, 29, 30 లలో స్థానిక నాయకులు జిశాన్, మహమ్మద్ అలీమ్, రాములు, వసంత్, వెంకటేశ్ లతొ పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటేశ్ భానుచందర్, ఆరీఫ్, సుమ నళిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి, అక్షిత్, విశాల్ రెడ్డి, దేవిప్రియ, పరమేశ్, అశోక్, మల్లేశ్ తది తరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను హరించొద్దు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పత్రికా స్వేచ్ఛను హరించడం సరైనది కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా, పనిచేస్తున్న మీడియా రంగంపై, పత్రిక విలేకరులపై, కుట్రపూరిత కేసులు సరైనవి కాదని, రాయి కోడు,మండలంలోని వివిధ పత్రిక విలేకరులు అన్నారు, సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై, ఏపీ ప్రభుత్వ పెద్దల ఒత్తిడి వల్లే, సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై, వరుస కుట్రపూరిత చర్యలను ఖండిస్తూ, రాయికోడ్ తహసిల్దార్ కార్యాలయం వద్ద, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు, రాజ్యాంగం కల్పించిన మీడియా స్వేచ్ఛను, హరించడంపై కుట్ర ఉందన్నారు, కలానికి సంకెళ్లు వేయాలనే ప్రభుత్వ కుట్రలపై, నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు, అనంతరం తహసిల్దార్ ఆశాజ్యోతికి, వినతిపత్రం అందించారు, ఈ కార్యక్రమంలో విలేకరులు పండరీ,ప్రశాంత్, ఆనంద్, శ్రీనివాస్, జర్నలిస్టు సంఘ అధ్యక్షుడు విటల్, సాయిరాం,రమేష్, మేతరి ప్రవీణ్,ఉన్నారు.....

## హెచ్ ఐ వి నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 :** హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా హెచ్ ఐ వి నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత,ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు.ప్రజలకు వ్యాధి పట్ల ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించి,వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షను రూపుమాపేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని పరీక్షలతో పాటు హెచ్ఐవి,ఎస్ టి ఐ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యాధినియంత్రణలో భాగస్వాములై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎం ఓ వెంకటేశ్వర్లు,సి హెచ్ ఓ నామ్ దేవ్,వైద్యాధికారులు,ఐసిటిసి కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పనులు చేయిస్తున్న అధికారులు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** విద్య వ్యవస్థ రోజు రోజుకు కుంటుపడిపోతుంది, ఎక్కడ చూసినా విద్యార్థుల చేత వెట్టి చాకిరి పనులు చేయించుకుంటున్నారు, వివరాల్లోకి వెళితే పుల్కల్, మండలం ఎంఈఓ కార్యాలయంలో, విద్యార్థులచే పనులు చేయించారు, మండలంలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన, పాఠశాల విద్యార్థులు, తమ పాఠశాలకు రావాల్సిన, పాఠ్య పుస్తకాల కోసం, మండల ఎంఈఓ కార్యాలయానికి వచ్చారు, పాఠశాల గదిలో పాఠాలు వినాల్సిన విద్యార్థులు, పాఠ్యపుస్తకాలను మోయాల్సిన అవసరం నెలకొంది, విద్యార్థుల కోసం వచ్చిన పాఠ్యపుస్తకాలను, విద్యాధికారులు ఆయా పాఠశాలలకు, పంపాల్సిన అవసరం ఉంటుంది, కానీ పుల్కల్ ఎంఈఓ కార్యాలయంలో మాత్రం, దీనికి విరుద్ధంగా వ్యవహారం జరుగుతుంది, ఏపాఠశాలకు కావాల్సిన పుస్తకాలను, అదే పాఠశాల అధికారులు వచ్చి, తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది, దీంతో అక్కడున్న ఉద్యోగులను వినియోగించుకోకుండా, విద్యార్థులచే పనులు చేయించుకొని, వారి విద్యకు భంగం కలిగిస్తున్నారు, మండలంలో విద్యా వ్యవస్థను చక్కదిద్దే, ఎంఈఓ కార్యాలయంలోనే, ఈ విధంగా జరుగుతుంటే, గ్రామ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలో పరిస్థితి, ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు, ఎంఈఓ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులతో, పనులు చేయించుకోవాలి తప్ప, విద్యార్థులతో పనులు చేయించుకోవడం ఏమిటని, పలువురు ప్రశ్నిస్తున్నారు, ఈ విషయంపై, పైఅధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, పలువురు కోరుతున్నారు....

## కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: రాచన్న




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి,ఎన్నికల హామీలో భాగంగా కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చిన్న మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాచన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా నిర్వహించి పాత బస్టాండ్ రోడ్డుపై బైఠాయించి బీసీల రిజర్వేషన్ కోసం మద్దతు తెలిపారు. బీసీ బందును కార్యక్రమంలో రాచన్న పాల్గొని మాట్లాడారు.. బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీల రిజర్వేషన్ల కు అడ్డుపడుతున్నాయని, బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే వారికి కడుపు మండు తుందన్నరు. ఇచ్చిన మాట ప్రకారం కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించి శాసనసభ ద్వారా ఆమోదం తెలిపి రాష్ట్రపతి గవర్నర్ వద్దకు బిల్లును పంపించామని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో తీసుకువస్తే నోటి కాడికి వచ్చిన ముద్దను లాగేసారాన్ని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సన్నిధిలో శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహారాజ్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలోని పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని శనివారం రోజున బర్దిపూర్ (సంగారెడ్డి జిల్లా) శ్రీ శ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయానికి దత్తగిరి మహారాజ్ చేరుకోగానే ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం కళ్యాణమండపం లో స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు మహారాజ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వాన అధికారి జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, ఆలయ అర్చకులు, వేద పండితులు, రాజనాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో ముందు బైఠాయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేకువజాముననే తన అనుచర గణంతో కలిసి టీజీఎస్ఆర్టిసి వేములవాడ డిపో ముందు బైఠాయించి డిపో లోపల నుండి ఒక్క ఆర్టీసీ బస్సు కూడా బయటకు రాకుండా అడ్డుకొని ధర్నా నిర్వహించారు. వేములవాడ పట్టణంలో కొనసాగుతున్న బందును ద్విచక్ర వాహనంపై తిరుగుతూ బందు స్థితిగతులను స్వయంగా పర్యవేక్షించాడు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను శాసనసభలో ఆమోదింపజేసి గవర్నర్ నిర్ణయం కోసం ఆర్డినెన్స్ పంపిన నేటి వరకు దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ బిజెపి పార్టీ లో ఉన్న ఎనిమిది మంది ఎంపీలు ప్రధాని మోడీ దగ్గర ఎందుకు బీసీల 42 శాతం రిజర్వేషన్ల గురించి మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు.



తెలంగాణ బీజేపీ ఎంపీలు ఇక్కడ సై అంటూనే, ఢిల్లీకి వెళ్ళాక నై అంటున్నారని తీవ్రంగా విమర్శించారు.

బీసీ బిడ్డల నోటి వద్దకు వచ్చిన బుక్కను తీసివేయవద్దని ఆయన హెచ్చరించారు.

అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వలేకపోవడం దురదృష్టకరం అని ఆయన వ్యాఖ్యానించారు.

బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా బిఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బీసీ బిల్లుకు అనుకూలంగా స్పష్టమైన వైఖరి వెల్లడించాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## వేములవాడలో ఆదివారం జన విజ్ఞాన వేదిక జిల్లా వార్షిక సమావేశం.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సామాన్య ప్రజానీకంలో శాస్త్ర ప్రచారం చేస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదిక (జెవివి) జిల్లా వార్షిక సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఫారం లక్ష్మీనారాయణ కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అక్టోబర్ 19 ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ వార్షిక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక గత 37 సంవత్సరాలుగా అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రజల్లో సైన్స్ పట్ల అవగాహన పెంచుతుందని తెలిపారు. జె వి వి సంస్థ దేశంలోనే అత్యుత్తమ సైన్స్ ప్రచార సంస్థగా జాతీయస్థాయిలో అవార్డు పొందింది అని తెలిపారు.

జిల్లా వార్షిక సమావేశానికి ముఖ్య అతిథులుగా జేవిబి రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, రాజా రాజా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల వరప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్వాడి గంగరాజు, రాష్ట్ర కార్యదర్శి పాముల దేవయ్య, మరి జిల్లా సైన్స్ అధికారులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. శాస్త్రీయ ఆలోచనను విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు, విద్యార్థులు, విద్యావేత్తలు, సైన్స్ ఔత్సాహికులు,అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పారం లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంకషాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణకై తెలంగాణ రాష్ట్ర బంద్, వై గీత



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా కేంద్రంలో బందులో పాల్గొన్న సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత.బిసి రిజర్వేషన్ బిల్లు అమలు కొరకు రాజ్యాంగ సవరణ కై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలి.

రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం పరిస్థితి ఉన్నది.జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు వివిధ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గానే కొనసాగుతున్నారు కానీ రాజ్యాధికారం వైపు ప్రయాణించడం లేదు.రిజర్వేషన్ల అమలుతో నైనా బీసీలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నప్పటికీ అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు అందుకు కృషి చేయడం లేదు

బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కై రాజ్యాంగ సవరణ చేసి తమ సామాజిక బాధ్యతను నిరూపించుకోవాలి.

# బీసీ జేఏసీ పిలుపుమేరకు, అఖిలపక్షం మద్దతుతో వేములవాడ బంద్ విజయవంతం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బీసీలకు 42% స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు అమల్లో, బీసీ వ్యతిరేకులు బీసీలపై పగతో, కక్ష కట్టి, ప్రత్యక్షంగా, పరోక్షంగా కోర్టుల ద్వారా, కేంద్రంలో అడ్డుపడుతూ, రిజర్వేషన్లు అమలు కాకుండా, స్థానిక ఎన్నికలు జరగకుండా అడ్డుపడుతున్నారని ప్రభుత్వం జీవో 9తో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికల షెడ్యూల్ను, నోటిఫికేషన్ జారీ చేస్తే రెడ్డి జాగృతి సంఘం నేతలు కోర్టుల ద్వారా అడ్డుకోవడాన్ని నిరసిస్తూ శనివారం రోజున బిసి సంఘాలు, జేఏసీగా ఏర్పడి, అఖిలపక్ష మద్దతు బందుకు ఇచ్చిన పిలుపుకు వేములవాడ పట్టణ వ్యాపారులు, హెూటల్ యజమానులు, చిరు వ్యాపారులు, టీజీఎస్ఆర్టిసి బస్సులు స్వచ్ఛందంగా బందు పాటించి బంద్ ను విజయవంతం చేయడం జరిగింది.

ఇట్టి బందులో బీసీ నేతలు, జేఏసీ నేతలు, అఖిలపక్ష నేతలు పాల్గొని, వేములవాడ పట్టణం మూలవాగు బ్రిడ్జి నుండి జాతర గ్రౌండ్ మీదుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు నుండి అంబేద్కర్ విగ్రహం, బద్ది పోచమ్మ దేవాలయం మీదుగా తెలంగాణ చౌక్ వద్ద ధర్నా నిర్వహించి, కోరుట్ల బస్టాండ్ నుండి తిప్పాపురం బస్టాండ్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి, బీసీల ఐక్యత వర్ధిల్లాలని, బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా, శాస్త్రీయంగా అమలు చేయాలని నిదానాలు చేస్తూ, తిప్పాపురం బస్టాండులో రాస్తారోకో నిర్వహించి బీసీలకు జరుగుతున్న అన్యాయం గురించి పలువురు బిసి నేతలు ప్రసంగించారు.

స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ బీసీలకు స్వాతంత్రం, రాజ్యాంగ పలాలు నేటికీ అందకపోవడంతో, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా, ఉద్యోగాలలో వెనుకబడిపోతున్నారని, రాష్ట్ర జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీల వాటా, కోటాను కేటాయించాలని, ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన బీసీ కుల గణన సర్వేలో బీసీలు 57.6 శాతం ఉన్నారని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, 57.6 శాతం ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికలలో, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో 42% రిజర్వేషన్లు కల్పించుటకై అసెంబ్లీలో, శాసనమండలిలో రాజకీయాలకు అతీతంగా ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ, బీసీ వ్యతిరేకులు బీసీలపై పగతో, కుట్రలతో, కుతంత్రాలతో కోర్టుల చుట్టూ ప్రదక్షణలు చేస్తూ, కోర్టుల ద్వారా రిజర్వేషన్లు అమలుకు, ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు ఏర్పరిచారని, తొమ్మిది శాతం లేని అగ్రకుల పేదలకు 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను 10 శాతం కల్పిస్తూ కేంద్రం ఆమోదిస్తే తప్పు లేదా అని, 57.6 శాతం ఉన్న బీసీలకు కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే తప్పేలా అవుతుందని బిసి నేతలు, జేఏసీ నేతలు, అఖిలపక్ష నేతలు పొలాస నరేందర్, ఎన్. తిరుమల గౌడ్, బొజ్జ కనకయ్య, బత్తుల మహేందర్ యాదవ్, సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, ఇప్పపూల అజయ్, రామతీర్థపు రాజు, మారం కుమార్, కొండ కనకయ్య, పిన్నింటి హనుమాన్లు, సకినాలు అంజయ్య, కదారి రాములు, అవునురి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. ఈ బంధు కార్యక్రమంలో ఇల్లందుల వెంకటేష్, నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, నే దూరి బాబు, మల్లారం దేవయ్య, అన్నారపు ఇస్తరి, ఎల్లా దేవరాజు, ఉయ్యాల భూమయ్య, కనపర్తి సుధాకర్, కుంభం రవీందర్, తూము రాజు, ముద్రకొల జలపతి, ముద్రకోల నరసయ్య, ముద్ర కొల గణేష్, లతోపాటుగా సుమారు వందమంది బీసీ నేతల పాల్గొన్నారు. శనివారం నాటి బందు పిలుపునకు స్పందించి స్వచ్ఛందంగా బందు పాటించి విజయవంతం చేసిన వ్యాపారస్తులకు, వాణిజ్య సంస్థలకు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యాలకు, బీసీ బందులో పాల్గొని సంపూర్ణంగా బంధు విజయంనకై కృషి చేసిన బీసీ నేతలకు, బీసీ జేఏసీ, అఖిలపక్షం ధన్యవాదాలు తెలిపింది.

## వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణమంటపనిర్మానానికి కుల బాంధవుల విరాళాలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణమంటప నిర్మాణ కోసం విరాళాల సేకరణలో భాగంగా వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి, ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణ మండప నిర్మాణానికి మున్నూరు కాపు కుల బాంధవులు బోనాల శివబిసాగరిక, తండ్రి బోనాల స్వామి తమ వంతు సహాయంగా 100000/బివిరాళం ఇవ్వడం జరిగింది. అలాగే వేములవాడ పట్టణానికి చెందిన బుట్టి రమేష్-లావణ్య, తండ్రి బుట్టి శంకరయ్య తమ వంతు సహాయంగా 100000/బివిరాళంగా ఇవ్వడం జరిగింది. వీరికి వీరి కుటుంబ సభ్యులకు వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇంకా మున్నూరు కాపు కుల బాంధవులు ఎవరైనా వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణమంటప నిర్మానానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలనుకుంటే ఇట్టి శుభకార్యంలో పాలుపంచుకోవాలనుకుంటే వేములవాడ పట్టణమున్నూరు కాపు కుల సంఘంలో సంప్రదించగలరని ఈ సందర్భంగా కుల సంఘ పెద్దలు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలనీ..బీసీ జర్నలిస్ట్




**కూకట్పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 18:** తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ, శనివారం చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా, కేపీహెచ్ బీ రోడ్ నెంబర్ వన్, గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో, జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో బీసీ వర్గాల సంక్షేమం కోసం జర్నలిస్టులు ఫ్రంట్ లైన్లో పనిచేసి సాధించిన విజయాలు గుర్తించాలన్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ సాధనానికి కూడా ఇదే కృషి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ లు నవీన్, నామాల శ్రీధర్, శ్రీకాంత్, భాస్కర్ చారి, శ్రీకాంత్, గాదె లక్ష్మణ్ గౌడ్, కిషోర్ నరసింహ, శంకర్, గోపీ కురుమ చంద్రశేఖర్, రాము, హరి, వెంకటేష్ నాగరాజు , హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 :** నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,గృహ నిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు, ఆస్తి పన్నులు వసూలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు కాబడి పనులు ప్రారంభం కానీ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా ప్రారంభించేలా చూడాలని, బేస్మెంట్,లెంటల్, స్లాబ్ ల స్థాయిలవారీగా జరిగిన నిర్మాణ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఫోటోలను పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. వివిధ కారణాలతో నిలుపుదల జరిగిన లబ్ధిదారుల వివరాలతో జాబితా రూపొందించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలని, మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించాలని, ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపాలిటీలకు సంబంధించి అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో అనధికార నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మురుగు కాలువల నిర్మాణాలలో సామాజిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు శ్రద్ధ వహించాలని, నివాస ప్రాంతాలు, మురుగు కాలువలు, అంతర్గత రహదారులపై ఎప్పటికప్పుడు చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించేలా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్ మోహన్ రావు, గృహ నిర్మాణ శాఖ పి.డి. బన్సీలాల్, గృహ నిర్మాణ శాఖ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా పద్ధతిన గురుకుల పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

## జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 :** జిల్లాలోని గురుకుల పాఠశాలలలో ఖాళీగా ఉన్న సీట్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్కీ డ్రా పద్ధతిన ఎంపిక చేసి భర్తీ చేయడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ... జిల్లాలోని గురుకుల బాలికల పాఠశాలలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు 74 సీట్లు ఖాళీగా ఉండగా 37 సీట్లను భర్తీ చేయడం జరిగిందని, బాలుర గురుకుల పాఠశాలలలో 89 సీట్లు ఖాళీగా ఉండగా 38 సీట్లను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 3 సార్లు పరీక్ష రాత పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని, చివరిగా సీట్ల భర్తీకి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం.

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజు న వేములవాడ అడిషనల్ ఎస్పి శేషాద్రిని రెడ్డి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి పోక్సో (%జూశీఎంశీ%) చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషాద్రిని రెడ్డి విద్యార్థులకు గుడ్ టచ్, మరియు బ్యాడ్ టచ్ ల మధ్య తేడాల గురించి వివరించి, వారికి అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవడం ఎలా అన్న అంశాలపై సున్నితంగా అవగాహన కల్పించారు. అంతేకాక కార్యక్రమం అనంతరం అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో అనుసంధానాన్ని మరింత బలపరిచారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ కూడా పాల్గొని, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా



మారేలా ప్రేరణాత్మక సందేశం అందించారు.

అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com

Postel No. MBN/08/2016-2018



పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :21 సంచిక :182 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 పేజీలు :12 వేల రూ5 /-

# సంపాదకీయం

# సినిమా





# క్రీడలు



వార్తాతరంగాలు
గురువారం 02 అక్టోబర్ 2025




# ఆరోగ్యం





# వ్యాపారం



VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137




జాతీయ తెలుగు దినపత్రిక

# నమస్తే

నల్గొండ

NAMASTHE NEWS

NALGONDA I HYDERABAD I VIJAYAWADA I WARANGAL I KHAMMAM I KARIMNAGAR I GUNTUR I PRAKASAM I AMARAVATHI I RAJAMANDRI I KURNOOL I ANANTHAPURAM I TADEPALLIGUDEM I VISHAKAPATNAM I

నల్గొండ గురువారం 07 నవంబర్ 2024 ఎడిటర్: పగిడి లక్ష్మీనారాయణ సంపుటి : 7 సంచిక : 237 పేజీలు : 8 వెల : రూ. 2/-